జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



సంపుటి 15 సంచిక 181 విశాఖపట్నం | గురువారం 02 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00


# మండలికి కొత్త రూపు..

## మండలిలో 60 శాతం మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే




అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గతంలో బలమైన సామాజివక వర్గాల ప్రాతినిధ్యం ఎక్కువగా కనిపించేది. ఎమ్మెల్యే టిక్కెట్లు ఆశించి చివరి నిమిషంలో చేజారిన వారికే శాసన మండలిలో అవకాశం కల్పించేవారు. ప్రస్తుతం 58 మంది సభ్యులు ఉన్న శాసన మండలి లో 60 శాతం మందికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారే ఎమ్మెల్సీలుగా సభలో కనిపిస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 90 మంది సభ్యులున్న మండలిలో 65 శాతం మందికిపైగా బలమైన సామాజికవర్గాలే కనిపించేవారు. అయితే, రాష్ట్రంలో రాజకీయంగా వెనుకబడి పోతున్న బలహీనవర్గాలను మరింత ముందుకు తేవా లన్న సంకల్పంతో సీఎం జగన్ సాధారణ ఎన్నికల నుండి స్థానిక సంస్థల ఎన్నికల వరకూ వెనుకబడిన సామాజిక వర్గాలకే అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బడుగులు అత్యధికంగా చట్టసభల్లో అడుగుపెడుతున్నారు. వారి సమస్యలను స్వయంగా పరిష్కరించుకునే దిశగా అడుగులు కూడా వేస్తున్నారు. సీఎం జగన్ కూడా ఆ ఉద్దేశ్యంతోనే శాసనసభతోపాటు మండలిలోనూ వారి ప్రాధాన్యతను పెంచుతూ వస్తున్నారు. తాజాగా 23 ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి జరుగుతున్న ఎన్నికల్లో కూడా వైసీపీ నుండి వెనుకబడిన సామాజికవర్గాలకే అత్యధిక స్థానాలను కేటాయించారు. ప్రత్యేకించి ఎమ్మెల్యే, గవర్నర్ కోటాతోపాటు 9 స్థానిక సంస్థల శాసన మండలి స్థానాలకు సంబంధించి 70 శాతానికిపైగా టిక్కెట్లను వారికే కట్టబెట్టారు. దీనినిబట్టి చూస్తుంటే వెనుకబడిన సామాజికవర్గాలు మండలిలో ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో స్పష్టంగా అర్ధమౌతోంది. (మిగతా 2లో..)

# ఇన్వెస్టర్స్ గ్లోబల్ మీట్..

## 14 ప్రధాన రంగాలలో పెట్టుబడులు రాబట్టేందుకు వ్యూహం..




అమరావతి, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని మార్చి 3, 4 తేదీల్లో విశాఖ కేంద్రంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్‌లో పెట్టు-బడుల ఆకర్షణ కోసం ప్రభుత్వం 14 ప్రధాన రంగాలను ఎంపిక చేసింది. ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో వీటిని హైలైట్ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీటిలో ఏరోస్పేస్, రక్షణ రంగం, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటో మొబైల్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, ఐటీ, పునరుత్పాదక ఇంధనం, పెట్రోలియం, పెట్రోకెమి కల్స్, ఆరోగ్య సంరక్షణ మరియు వైద్య పరికరాలు, పారిశ్రామిక మరియు లాజిస్టిక్ మౌలిక సదుపా యాలు, నైపుణ్య అభివృద్ధి, విద్య, ఎంఎస్‌ఎంఈల స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, వస్త్రాలు, దుస్తులు, పర్యాటకం, ఆతిథ్యం, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్, ఉన్నత విద్య వంటి రంగాలు ఉన్నాయి. వీటన్నింటిని క్షేత్రస్థాయి నుండి వివరించేలా అధికార యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా యాక్షన్ ప్లాన్‌ను రెడీ చేస్తోంది. ఇదే సమయంలో ఈ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే తమ పెట్టుబడులు ఎప్పటిలోగా, ఏ విధంగా తిరిగొస్తాయన్న దానిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఇక పెట్టుబడులు రాబట్టుకోవడంతోపాటు లాభాలు పొందేందుకు ఉన్న అవకాశాలు, అందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇక్కడున్న వనరులను తక్కువ ఖర్చుతో వినియోగించుకునే తీరు వంటి తదితర అంశాలపై కూలంకుశంగా పెట్టుబడుదారులకు అధికార యంత్రాంగం సవివరంగా తెలియజేయనుంది. (మిగతా 2లో..)



## రెచ్చిపోయిన గంజాయి బ్యాచ్..!

గుంటూరు జిల్లా అరండల్ పేటలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. ఫుల్ గా గంజాయి కొట్టిన కొందరు యువకులు అరండల్ పేటలోని 11వ లైన్ మీసేవా కేంద్రం షాపు తాళాలను పెద్ద పెద్ద రాడ్లతో పలగుల కొట్టేందుకు యత్నించారు. ఎంతకీ తాళాలు రాకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ ఘటనపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే గంజాయి బ్యాచ్ ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# జరిమానా చెల్లిస్తారా లేదా..?

## ఎపి ప్రభుత్వంపై సుప్రీం కోర్టు అసహనం..



న్యూఢిల్లీ, : సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పోలవరం ప్రాజెక్టు పర్యావరణ ఉల్లంఘనలపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్, జమ్ముల చౌదరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌తో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై గతంలో విధించిన జరిమానా చెల్లించకపోవడాన్ని తప్పుబట్టింది. జరిమానాలు చెల్లించడం మేలు చేయడమేమీ కాదని, ఆదేశాలు అమలు చేయకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటు-ందని ఘాటు-గా వ్యాఖ్యానించింది. పోలవరం, పట్టిసీమ, పురుషోత్తపట్నం ప్రాజెక్టుల పర్యావరణ ఉల్లంఘలను ధృవీకరిస్తూ జరిమానా విధించాలని గతంలో నిపుణుల కమిటీ- సిఫార్సు చేసింది. ప్రాజెక్టు వ్యయం ఆధారంగా రూ.242 కోట్లు- జరిమానా చెల్లించాలంటూ గతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. 2022 అక్టోబర్ 17న జరిగిన విచారణ సందర్భంగా నిపుణుల కమిటీ- ధృవీకరించిన జరిమానా చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పింది. రూ.242 కోట్లు- పెనాల్టీ విధించాలా? లేదా? అంశంపై తదుపరి విచారణ కొనసాగిస్తామని తెలిపింది. జరిమానా చెల్లింపుపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించింది. జరిమానా చెల్లించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటు-ందని పేర్కొంది. మరోవైపు పురుషోత్తపట్నం రైతులకు ఆరేళ్లుగా నష్టపరిహారం ఇవ్వడం లేదని పిటీ-షనర్ల తరపు న్యాయవాది కే. శ్రవణ్ కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జోషీమఠ్ తరహాలో పోలవరం వద్ద భూమిపైన చీలికలు వచ్చాయని తెలిపారు. తదుపరి విచారణలో అన్ని విషయాలను పరిశీలిస్తామని చెప్పిన ధర్మాసనం విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.

# భూకంపాల ధాటికి తట్టుకునేలా ఇళ్లను నిర్మిస్తాం : టర్కీ మంత్రి



అంకారా : ఫిబ్రవరి 6వ తేదీన టర్కీ, సిరియాల్లో సంభవించిన వరుస భూకంపాలకు లక్షలాది ఇళ్లు నేలమట్టమైన విషయం తెలిసిందే. కాగా, ఈ ఏడాది జూన్‌లో టర్కీలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎర్డోగన్ ప్రభుత్వం ఇళ్లను నిర్మించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో టర్కీ పట్టణాభివృద్ధిశాఖా మంత్రి మురత్ కురుమ్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'భూకంపం వల్ల కూలిపోయిన భవనాలను తిరిగి నిర్మిస్తాం. టర్కీలో దాదాపు 15 లక్షల భవనాలను నిర్మించే ప్రాజెక్టును ప్రారంభించాం. కొత్తగా నిర్మించే భవనాలు భవిష్యత్తులో సంభవించే భూకంపాల ధాటికి తట్టుకునేలా నిర్మించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు మొదటగా ఇస్తాంబుల్ నగరంలో ప్రారంభించాం' అని ఆయన అన్నారు. టర్కీలో పారిశ్రామిక కేంద్రమైన మర్మారా ప్రాంతంలో భవనాలను నిర్మించే ప్రాజెక్టును ప్రారంభించినట్లు పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది. అయితే ఇస్తాంబుల్‌లో కొత్తగా భవనాలను నిర్మించడం ఇదే మొదటిసారి కాదు. 1999లో సంభవించిన భూకంపం తర్వాత కూడా ఆ నగరంలో భవనాలను నిర్మించడం జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది. ఇక మంగళవారం టర్కీ రక్షణశాఖామంత్రి హులుసి అకర్ మీడియాతో మాట్లాడుతూ.. 'సిరియాలో సంభవించిన భూకంపం తర్వాత 42 వేల సిరియన్ శరణార్థులు తిరిగి తమ స్వదేశానికి వెళ్లారు' అని అన్నారు. గతేడాది ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారమే సిరియన్లు వారి స్వదేశానికి వెళ్లినట్లు హులుసి తెలిపారు.

# ఢిల్లీ కేబినెట్‌లోకి ఇద్దరు కొత్త మంత్రులు..



ఢిల్లీ :అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ మంగళవారం తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా స్వీకరించి, వాటిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో వారి స్థానాలను భర్తీ చేసేందుకు తన కేబినెట్‌లోకి సీఎం కేజ్రీవాల్ ఇద్దరు కొత్తవారిని తీసుకున్నారు. ఎమ్మెల్యేలు సౌరభ్ భరద్వాజ, అతిషీ ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదువులు చేపడతారని ఆమ్ ఆద్మీ పార్టీ బుధవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ .. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు పంపినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వంలో విద్య, ఆరోగ్య సదుపాయాలు, పాలనా ఎజెండా అమలులో ఆ ఇద్దరు మంత్రులు కీలకంగా వ్యవహరించారు. ఇద్దరూ కేజ్రీవాల్ కు విశ్వసనీయ నేతలు. అవినీతి ఆరోపణలతో ఇద్దరు నేతలు కేజ్రీవాల్‌కు దూరమయ్యారు. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన మనీష్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. సత్యేంద్ర జైన్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన గత కొన్ని నెలలుగా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే. అయితే, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కేజ్రీవాల్ కేబినెట్‌లో ఉండటం ఏంటి అంటూ బీజేపీ విమర్శల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు మంగళవారం సాయంత్రం రాజీనామా చేశారు. వీరి రాజీనామాలను స్వీకరించిన ఎల్‌జీ.. వాటిని రాష్ట్రపతికి పంపారు. తాజా పరిణామాలతో వారి స్థానాలను భర్తీ చేసేందుకు కేజ్రీవాల్ తన కేబినెట్‌లోకి ఇద్దరు కొత్త మంత్రులను తీసుకున్నారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# పల్నాడు ప్రజలకు శుద్ధ జలం అందే ప్రాజెక్టు

**మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో 37వాటర్ ప్లాంట్ల నిర్మాణం**

**మొత్తం రూ.3.32 కోట్లతో ప్లాంట్ల నిర్మాణం**

**నిధుల మంజూరు కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు ఎంపీ లావు అభ్యర్థన**

**ఫలితంగా రూ. 2.49 కోట్లు అందించిన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు**

**పల్నాడులో తాగు నీటి సమస్య పరిష్కారమే లక్ష్యం - ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 1 (ప్రజా పాలన ప్రతినిధి) :నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు చొరవతో పల్నాడు జిల్లాలోని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు అందాలన్న కల సాకారానికి అడుగులు పడుతున్నాయి. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన మంచినీటిని సరఫరా చేసేందుకు గాను జిల్లాలోని మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో 37 ఆర్ఓ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు కాబోతున్నాయి.మొత్తం రూ. 3.32 కోట్ల వ్యయంతో శుద్ధ జలాన్ని అందించే.. ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు బుధవారం జిల్లా పరిపాలన విభాగం నుండి విడుదలయ్యాయి.పల్నాడు ప్రాంతంలో నీటి సమస్య అధికంగా ఉందని.. ఈ సమస్య పరిష్కారానికి చేయూత అందిస్తే ఆర్ఓ ప్లాంట్ల నిర్మాణం చేయవచ్చని.. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారిని ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు అభ్యర్థించగా.. సెంట్రల్ పిఎస్‌యు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) లిమిటెడ్ యొక్క సిఎస్ఆర్ చొరవ కింద రూ. 2.49 కోట్లు మంజూరు చేశారు. ప్రాజెక్టు వ్యయంలో మరో 25% నిధులు అంటే రూ. 83లక్షలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు తన ఎంపీ నిధుల నుండి అందిస్తున్నారు.

**ప్రాజెక్టు నిర్వహణ**

జిల్లా పరిపాలన విభాగం లోని.. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ద్వారా ఈ పనిని చేపట్టనుంది. షెడ్డు నిర్మాణానికి భూమిని ఉచితంగా అందించడం, ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత వ్యవస్థను నిర్వహించడం లో గ్రామ పంచాయతీలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి.నీటి, పారిశుద్ధ్య కమిటీలతో పాటు గ్రామ పంచాయితీలు ఆర్ఓ వ్యవస్థలను నిర్వహిస్తాయి.

**పల్నాడులో తాగు నీటి సమస్య పరిష్కారమే లక్ష్యం : - ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు**

పల్నాడులో నీటి సమస్య ఉంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యం తో పనిచేస్తూ... గడిచిన కాలంలో పల్నాడులో చాలా గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఎంపీ నిధులని వినియోగించుకుని వాటర్ ప్లాంట్ల నిర్మాణం చేసాం. కొత్తగా 37 ప్లాంట్ల నిర్మాణనికి నిధులు రావటం ఎంతో సంతోషంగా ఉంది. అన్ని గ్రామాల్లో మంచి నీరు అందేలా ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళికలతో అడుగులు వేస్తున్నాం.

# ప్రతిభ కనబరిచిన సి.ఐ హనీష్‌ను అభినందించిన పోలీస్ కమీషనర్



ప్రజాపాలన, విజయవాడ ప్రతినిధి మధ్యప్రదేశ్ రాష్ట్రం, బొపాల్ నందు 66వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ ను నిర్వహించారు.. ఈ డ్యూటీ మీట్ నందు పోలీస్ వృత్తి నైపుణ్యాలకు సంబంధించి మొత్తం 11 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో దేశంలోని 24 రాష్ట్రాల పోలీస్ విభాగాలు, కేంద్ర పోలీస్ బలగాలు నుండి మొత్తం రెండు వేల మంది పోలీస్ అధికారులు (28 బృందాలుగా) పాల్గొన్నారు. సదరు పోటీలలో ఎన్.టి.ఆర్ జిల్లా, సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ పాల్గొని ఒక స్వర్ణం మరియు ఒక రజత పతకాలను మరియు మహిళా ఎస్.ఐ. కుమారి యు.హైమావతి పాల్గొని ఒక రజత పతకాన్ని సాధించారు. ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ 2009 సంవత్సరంలో సివిల్ ఎస్.ఐ.గా నియమితులై విజయవాడ నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. వీరు 2012 సంవత్సరంలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్ నందు పాల్గొని టీం చాంపియన్ షిప్ ను గెలుపొందారు.. ప్రస్తుతం సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ 66వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ లో నిర్వహించిన ఫోరెన్సిక్ సైన్సు వ్రాత పరీక్షా విభాగంలో జె.ఆర్.కె.హనీష్ మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతాకాన్ని గెలుచుకోవడం జరిగింది. లిఫ్టింగ్, ప్యాకింగ్ మరియు ఫార్వార్డింగ్ అఫ్ ఎవిడెన్స్ కాంపిటీషన్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచి రజత పతాకాన్ని మొత్తం రెండు పతకాలను గెలుచుకున్నారు. మహిళా ఎస్.ఐ. కుమారి యు.హైమావతి 2018 సంవత్సరంలో విజయవాడ నగరంలో సివిల్ ఎస్.ఐ.గా నియమితులై ప్రస్తుతం సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తూ మొదటిసారి 66వ అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్ లో పాల్గొని క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ టెస్ట్ ఇన్ సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో మహిళా ఎస్.ఐ. కుమారి యు.హైమావతి గారు రెండవ స్థానంలో నిలిచి రజత పతాకాన్ని గెలుచుకున్నారు. గౌరవ డి.జి.పి. కె.వి.రాజేంద్రనాద్ రెడ్డి డ్యూటీ మీట్ లో పతకాలు సాధించిన విజేతలలో స్వర్ణం గెలుచుకున్న వారికి మూడు లక్షల నగదు, మూడు ఇంక్రిమెంట్లు మరియు రజత పతకం గెలుచుకున్న వారికి రెండు లక్షల నగదు రెండు ఇంక్రిమెంట్లు ప్రోత్సాహం ప్రకటించారు.వీరు ఒక స్వర్ణం మరియు రెండు రజత పతకాలు మొత్తం మూడు పతకాలను గెలుచుకుని దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (ఆరు పతాకాలతో) మూడో స్థానం పొందడానికి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా పతకాలు పొందిన ఇన్స్పెక్టర్ శ్రీ జె.ఆర్.కె.హనీష్ మరియు మహిళా ఎస్.ఐ. కుమారి యు.హైమావతిలను ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా వారి కార్యాలయం నందు అభినందించారు. ఇన్స్పెక్టర్ జె.ఆర్.కె. హనీష్ ఒకే సమయంలో జాతీయ స్థాయిలో రెండు పతకాలను (ఒక స్వర్ణం మరియు ఒక రజతం) గెలిచినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ మరిన్ని పతకాలను గెలుచుకుని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీ %+దీ%స్ కమీషనర్ తోపాటు, ఈస్ట్ జోన్ డి.సి.పి. విశాల్ గున్ని, సి.ఎస్.బి.ఏ.డి.సి.పి. సి.హెచ్. లక్ష్మీపతి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల ఆశయాల సాధనకై కృషి చేస్తాం: ఎంఎస్పి జిల్లా కన్వీనర్ బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ




చీరాల, మార్చి 01, ప్రజాపాలన : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం, ప్రాణాలను సైతం పణంగా పెట్టిన, మాదిగ అమరవీరుల ఆశయాల సాధనకై, అంకితభావంతో కృషి చేస్తామని, ఎంఎస్ పి జిల్లా కన్వీనర్ బుడంగుట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ స్పష్టం చేశారు.మాదిగ జాతి శ్రేయస్సుని కాంక్షించి, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకోసం, మాదిగ అమరవీరులు, తమ ప్రాణాలను సైతం, పణంగా పెట్టారన్నారు. ఉద్యమంకోసం 2009 ఫిబ్రవరి 28వ తేదీన, అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎస్సీ వర్గీకరణ చేస్తామని, నమ్మించి మోసం చేసింద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా, 28వ తేదీన సోనియా గాంధీ హైదరాబాద్ లో మీటింగ్ సందర్భంగా, కార్యకర్తలు గాంధీ భవన్ తగులబెట్టిన ఘటనలో, నలుగురు అగ్నికి ఆహుతై మరణించారు. హైదరాబాద్ లో కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా, పోలీసుల తోపులాటలో, భారతి అనే ఎమ్మార్పీఎస్ మహిళానాయకురాలు బలైపోయిందని, అదేవిధంగా ఎంతో మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బలై పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో, జాతి అభివృద్ధే లక్ష్యంగా, నిరంతరం శ్రమించి, ప్రభుత్వాల నిర్లక్ష్యా నికి, మాదిగ అమరవీరులు ప్రాణాలను త్యాగం చేశారని, కావున వారి త్యాగాలను స్మరించుకోవడం అనేది తమ సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. చీరాల అంబేద్కర్ విగ్రహం దగ్గర, మాదిగ జాతి బిడ్డలుగా,అమరవీరుల త్యాగాలను, వారి ఆశయాల్ని ముందుకు తీసుకెళ్తా మని ప్రతిజ్ఞ చేశారు.అలాగే వారి త్యాగాల్ని గుర్తు చేసుకుని, వారికి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, సాయి మాదిగ, రత్నబాబు మాదిగ, మనోహర్ మాదిగ, ప్రసాద్, అప్పారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు దుడ్డు రాంబాబు మాదిగ, దినేష్, దేవిడ్, చిన్న, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 కేసులలో చార్జీ షీటు దాఖలు చేయడం జరిగింది...: డిజిపి రాజేంద్రనాథ్




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రంలో 2022లో మహిళలపై జరిగిన రేప్, మరియు అత్యాచార కేసులపై నమోదైన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, జిల్లాకు సుమారు 05 కేసులు చొప్పున తీసుకొని 07 రోజులలో దర్యాప్తు పూర్తి చేసి, దాదాపు 108 కేసులలో చార్జీ వీటు దాఖలు చేయడం జరిగింది: డిజిపి రాజేంద్రనాథ్‌పైన గుర్తించిన కేసులలో ఇప్పటికే 48 కేసులకు సంభందించిన విచారణ పూర్తి చేసి, జీవిత ఖైదు మరియు 07 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు శిక్ష విధించగా, 13 కేసులలో విచారణ పూర్తి కాబడి తీర్పు రిజర్వు చేయబడి ఉన్నది. మరో 47 కేసులలో విచారణ ముగింపు దశలో ఉంది. గత సంవత్సరంలో పోక్సో యాక్ట్ సంబంధించి 101 కేసులలో న్యాయస్థానంలో కఠినమైన శిక్షలు విధించడం జరిగింది..2022వ సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 46 కేసులలో జీవిత ఖైదు మరియు 07 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష వంటి కఠినమైన శిక్షలు పడినవి. రాష్ట్రవ్యాప్తంగా దిశ స్పూర్తితో నాణ్యమైన పరిశోధనలు చేసి అత్యంత తక్కువ సమయంలో చార్జీ షీటు దాఖలు చేయడమేకాక, తక్కువ కాలంలో విచారణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పై ఫలితాలను రాబట్టడం జరిగింది. ఈ సంవత్సరం రాయచోటిలో ఒక మహిళ పై అత్యాచారం, హత్య మరియు కోనసీమలో సమీప బంధువుపైన అత్యాచారం మరియు హత్యాయత్నం, ఏలూరు జిల్లాలో తల్లి, కూతురును అమానుషంగా హత్య, బాపట్ల జిల్లాలో యువతిని ప్రేమ పేరుతో వేధించి హత్యయత్నం మరియు గుంటూరు జిల్లాలో అందురాలిని నిత్యం వేధింపులకు పాల్పడుతూ ఆమెపై దాడి చేసిన కేసులోను 07 రోజులలో దర్యాప్తు పూర్తి చేసి, చార్జీ షీటు దాఖలు చేయగా, విచారణ కొనసాగుతుంది. అక్టోబర్ 2022 సంవత్సరంలో కాకినాడలో ఒక యువతిని దారుణంగా దారి కాచి హత్య చేసిన కేసులో 107 రోజులలోపు చార్జీ షీటు దాఖలు చేయగా, 144 రోజులలో విచారణ పూర్తికాబడి, ముద్దాయికు యావజ్జీవ కారాగార శిక్ష పడింది ఆయన అన్నారు.

## వర్గీకరణ సాధనే నిజమైన నివాళి

**మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో వక్తలు**




నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ సాధించడంతోనే మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి నిజమైన నివాళిగా ఉమ్మడి కృష్ణాజిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఉదయగిరి కృపారావు అన్నారు. ఆగిరిపల్లి లో బుధవారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయగిరి కృపారావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల ఏబిసిడి వర్గీకరణ సాధించడమే పోరాట అమరవీరులకు తాము అందించే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. మాదిగ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఐక్య పోరాటాలతో ఏబిసిడి సాధించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. దళిత బహుజన గిరిజన హక్కుల దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కలపాల సురేష్ బాబు మాట్లాడుతూ ప్రాణార్పణ చేసైనా ఏబిసిడి వర్గీకరణ సాధించి తీరుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఇన్చార్జ్ కంబాల ప్రదీప్ మాదిగ, వైయస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు మల్లంపల్లి రవిశేఖర్, మండల బిజెపి నాయకులు కొవ్వలి బాబూరావు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తొమ్మండ్రు శేఖర్ మాదిగ, గొర్రె డేన్నీ, బార్లపూడి తిరుపతయ్య,తొమ్మండ్రు బాలరాజు, చింతల వెంకటేశ్వరరావు, కాండ్రు బాబురావు, ఆగిరిపల్లి సర్పంచ్ విజయలక్ష్మి విక్టర్ బాబులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టర్స్ గ్లోబల్ మీట్..

(మొదటిపేజీ తరువాయి)

**25 దేశాలు 7,500 మంది ప్రతినిధుల రాక**

పరిశ్రమ వర్గాలతోపాటు విదేశాలకు చెందిన 7,500 మంది ప్రతినిధులు ఈ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో పాల్గొనడానికి తమ పేర్లను ఇప్పటికే నమోదు చేసుకున్నారు. రెండు రోజుల పాటు- జరిగే ఈ కార్యక్రమానికి 25 దేశాల నుంచి ప్రతినిధులు కూడా హాజరుకానున్నారు. అయితే, ఈ సంఖ్య దాదాపు 40కు చేరే అవకాశం కూడా ఉందని ఓ సీనియర్ అధికారి ఆంధ్రప్రభకు తెలిపారు. ఇప్పటికే దేశంలోని వివిధ పట్టణాల్లో నిర్వహించిన రోడ్ షోలకు పెట్టుబడుదారులనుండి అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. ఇప్పటికే దేశంలో తమ కంపెనీలను ఏర్పాటుచేసిన విదేశాలకు చెందిన పలు కంపెనీలకు ఆహ్వానాలు కూడా పంపామని, వారు కూడా ఈ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఉత్సుకతతో ఉన్నారని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కలల ప్రతిరూపంగా ఈ సమ్మిట్ జరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.

**కనెక్టివిటి ఒక పెద్ద ఆకర్షణ :**

రైలు, రోడ్డు నెట్‌వర్క్, రైల్వేలు, వాయు, జల మార్గాలను కలిగి ఉన్న విశాఖపట్నం దిగ్గజ రంగాలలో పెట్టు-బడులకు అత్యంత అనువైనదిగా దిగ్గజ కంపెనీలు భావిస్తున్నాయి. విశాఖ జిల్లాలో 48,352 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లు- ఇప్పటికే అధికారులు తెలిపారు. దీంతో పెట్టుబడిదారులకు ప్రధాన సమస్య అయిన భూమి సమస్య తప్పినట్లే. రాష్ట్రం మొత్తం జీడీపీలో విశాఖపట్నం సేవారంగం నుండి 55 శాతం, పరిశ్రమల నుండి 35 శాతం, వ్యవసాయం నుండి 10 శాతం వంతున పొందుతోంది. దీనిని ప్రకారం విశాఖపట్నంలో తలసరి ఆదాయం రూ.1,70,215గా నమోదైంది.

**ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమం**

కొత్త పెట్టు-బడిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో కొప్పర్తిలోని వైయస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో పెట్టు-బడిదారులకు ప్రోత్సాహక ప్యాకేజీ, వైయస్సార్ జగనన్న బడుగు వికాసం కింద ఎస్సీ, ఎస్టీ మరియు వెనుకబడిన కులాల పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, జౌళి, దుస్తులు మరియు గార్మెంట్ పాలసీ 2018-2023, ఆంధ్రప్రదేశ్ రి-టైల్ పార్క్ విధానం 2021-2026 మరియు ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ పాలసీ 2022-2027 వంటివి ఉన్నాయి. ఇవి పెట్టుబడి దారులను మరింతగా ఆకర్షించేందుకు ఎంతగానో దోహదపడనున్నాయి.

**రూ. 53.944 కోట్ల .. 71 వేల మందికి ఉపాధి**

గత ప్రభుత్వం ఇప్పటివరకూ రూ. 53, 944 కోట్ల పెట్టు-బడితో 108 భారీ పరిశ్రమలను స్థాపించిందని, తద్వారా 71,056 మందికి ఉపాధి లభించిందని పరిశ్రమల శాఖకు చెందిన సీనియర్ అధికారి చెప్పారు. తమ కార్యకలాపాలను ప్రారంభించిన పరిశ్రమలలో ఏటీసీ -టైర్లు, అపోలో -టైర్లు, రామ్‌కో సిమెంట్స్, కియా మోటార్స్ మరియు హీరో మోటార్స్ మొదలైనవి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇక గత మూడేళ్లలో చిన్న, మధ్యతరహా, సూక్ష్మ పరిశ్రమలకు సంబంధించి రూ. 17,673 కోట్ల పెట్టు-బడితో 1,32,692 యూనిట్లను స్థాపించామని, దీంతో 9,99,030 మందికి ఉపాధి లభించిందని ఆయన వివరించారు.

**ఉద్యోగాల విప్లవం**

యువకుడైన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే ఆ రాష్ట్రంలో యువతకు ఉపాధికోసం పరితపిస్తారని, అదే కోవలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి యువతకు ఉపాధి కల్పించేందుకు అవిరళ కృషి చేస్తున్నారని పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు వెల్లడించారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ అనేది ఆయన కలలకు రూపమని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ప్రారంభానికి ముందే ఇంత పెద్ద స్థాయిలో ఆశలు రేకత్తించడానికి అన్ని శాఖల అధికారుల పనితీరే కారణమన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అధికారులు, మంత్రులు పెద్ద ఎత్తున కృషిచేశారని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రం పెద్ద ఎత్తున పెట్టుబడులను రాబట్టడం ద్వారా అవి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం ఆమేరకు కమిటెడ్‌గా పనిచేస్తోందని తెలిపారు.

# మండలికి కొత్త రూపు..

(మొదటిపేజీ తరువాయి)

**మండలిలో మరింత పెరిగిన వైసీపీ బలం :**

58 మంది సభ్యులున్న శాసన మండలిలో గతంలో టీడీపీ అత్యధిక స్థానాలతో బలంగా కనిపించింది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ తన బలాన్ని క్రమేణా పెంచుకుంటూ పూర్తి ఆధిపత్యాన్ని చలాయిస్తోంది. 2019 ఎన్నికలకు ముందు టీడీపీ నుండి 40 మంది శానస మండలిలో సభ్యులుగా ఉన్నారు. వైసీపీ నుండి కేవలం 9 మంది మాత్రమే ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఆ సంఖ్య పూర్తిగా వైసీపీకి మరింత బలాన్ని చేకూర్చేలా పెరిగింది. దీంతో ఇప్పటికే శానసభలో బలంగా ఉన్న అధికార వైసీపీ మండలిలో కూడా అధికారాన్ని సొంతం చేసుకుంది. బీజేపీకి రెండు స్థానాలు, పీడీఎఫ్‌కు 4, ఇండిపెండెంట్లుకు మరో 4 స్థానాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఈనెల 29వ తేదీ, మే 1తో సుమారు 23 మంది సభ్యుల పదవీ కాలం పూర్తి కాబోతోంది. దీంతో గవర్నర్, ఎమ్మెల్యే కోటాలోని 9 స్థానాలతోపాటు స్థానిక సంస్థలకు సంబంధించిన మరో 9 స్థానాలు దాదాపుగా వైసీపీ సొంతం చేసుకోబోతోంది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించి 5 స్థానాలు వైసీపీ ఏకగ్రీవంగా కైవశం చేసుకుంది. బీజేపీ స్థానంలో కూడా ఖాళీ కాబోతున్నాయి. వాటిని కూడా అధికార వైసీపీ సొంతం చేసుకోబోతోంది. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల 5 స్థానాలకు సంబంధించి జరుగుతున్న ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ మార్చి 29 తరువాత మండలిలో వైసీపీ 45 మందికిపైగా సభ్యులతో వైసీపీ పూర్తి ఆధిపత్యాన్ని చలాయించబోతోంది.

## అత్యంత వైభవంగా కోదండరాముని ఉత్సవాలు



నరసాపురం, మార్చి1 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొలువై ఉన్న కుమ్మరవీధి రామాల యంలో కోదండ రామస్వామి వార్ల పునః ప్రతిష్టాపన ఉత్సవాలను గత మూడురోజుల నుంచి అత్యంత వేడుకగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు బుధవారం కొవ్వలి రామ్మోహన్ నాయుడు, శిరీష దంపతులచే స్వామి వార్లకు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పట్టణానికి చెందిన ఆది పరాశక్తి నృత్య నికేతనం వారి ఆధ్వర్యంలో వి అనంతలక్ష్మి శిష్య బృందంచే ఏర్పాటుచేసిన శ్రీరామ కీర్తన వైభవ కూచిపూడి నృత్యాలు, మోదుమూడి సుధాకర్ బృందం చేసిన గాన కచేరి ప్రజల విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో విశేష అతిథిగా పాల్గొన్న నరసాపురం డీఎస్పీ రవి మనోహరాచారి ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు. ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన అన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు వంటి వ్యక్తులు అందిస్తున్న సేవల వలన ధర్మం పరిరక్షింపబడుతుందని అన్నారు. అనంతరం డిఎస్పీ మనోహరాచారితో పాటు అనంతలక్ష్మి, సుధాకర్ లను ఆలయ కమిటీ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాలలో పాలంకి మోహన్, పాలంకి ప్రసాద్, సహస్ర శతావధాని కడిమిళ్ళ వరప్రసాద్, పేరాల మోహన్, కోట్ల రాజా, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి దొరయ్య, సంకు భాస్కర నాయుడు, కోటిపల్లి బ్రహ్మానందం, గుడివాడ ప్రభాకరరావు, నెక్కంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 1 (ప్రజాపాలన ప్రతినిధి)మాదిగ అమరవీరులకు నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రం లో ఎమ్మార్పీఎస్ %డ% ఎం ఎస్ పి. నాయుకులు ఘన నివాళులు అర్పించారు. నరసరావుపేట టౌన్ ఇంచార్జ్ గుండాల నగేష్ మాదిగ మాట్లాడతు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసి తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టినటువంటి మాదిగ అమరవీరులకు ఇవే మా ఘన నివాళి అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా నరసరావుపేట టౌన్ లోని %చీ+ూ% హెూమ్ లో ఘన నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పల్నాడు జిల్లా కన్వీనర్ కనుమూరి కోటేశ్వరరావు మాదిగ. జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లవరపు బాబు మాదిగ. వినుకొండ ఇంచార్జ్ చిరుగురి నాగరాజు మాదిగ. మల్లపరపు రాజశేఖర్ మాదిగ. జెర్ర సాంసంగ్ మాదిగ. నందిగం సాగర్ మాదిగ. మిట్ట మహేష్ మాదిగ. బుదల జానీ మాదిగ. రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజులలంకలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



నరసాపురం, మార్చి1 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వ పరిపాలన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం నరసాపురం మండలం రాజులలంక గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వర రావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ప్రజా సమస్యలను ఆరా తీసి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సజావుగా జరగాలంటే రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీని బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శంకరపు వెంకటేశ్వర్లు, జండా రాజు, సూర్యనారాయణ రాజు, కంకటాల కొండ, నల్లూరు సూర్యనారాయణ, కైలా ముత్యాలరావు, చినిమిల్లి నరేష్, దొంగ రామకృష్ణ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 60 శాతం ఉన్న బీసీలకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వండి: వైకాపా నాయకుడు చింతలపూడి రమేష్



ప్రజా పాలన మార్చి 1 గోకవరం: జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడి 60 సంవత్సరాలు కావస్తున్న ఒక్కసారి కూడా బీసీలకు ఎమ్మెల్యే స్థానన్న కేటాయించలేదని 60 శాతం వాటర్ కలిగిన జగ్గంపేట నియోజకవర్గం ఈసారి బీసీలకు కేటాయించాలని తద్వారా బీసీలకు తగు న్యాయం చేయాలని వైకాపా సీనియర్ నాయకులు చింతలపూడి రమేష్ బాబు కోరారు గోకవరంలో విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుండి 2024లో వైకాపా తరఫున జగ్గంపేట శాసనసభ స్థానానికి పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ వైకాపా అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పలుమార్లు కోరడమైందని తన ప్రతిపాదనను పరిశీలిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తద్వారా బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉన్నందున నియోజకవర్గంలోని ఉన్న బీసీలంతా సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు అదేవిధంగా గోకవరం మండలానికి ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకపోవడంతో ఈసారైనా గోకవరం మండలాన్ని గుర్తించాలని ఆయన కోరినట్లు చెప్పారు అదేవిధంగా పార్టీలో నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఒక సైనికుడుల వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తూ వచ్చానని భవిష్యత్తులో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తారని చింతలపూడి రమేష్ తెలిపారు

## 14వ రోజుకు చేరిన జనంలోకి జనసేన



నరసాపురం, మార్చి 1 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 14 వ రోజు నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ కోట వద్ద జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను ఆరా తీశారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించారు. ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జనసేన పార్టీ ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికలలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ముఖ్యంగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లాటి గోపికృష్ణ, దూది బాబు, ఉప్పులూరి రాంబాబు, మాదిరెడ్డి బాలాజీ, లక్కు బాబి, అయితం చిన్ని, దాసరి కృష్ణాజీ,నల్లి నాగరాజు, అందే దొరబాబు, అందే కొండ, వాసర్ల ఆంజనేయులు, జంపా వాసు, పులపర్తి వీరబాబు, కొల్లాబత్తుల మహేష్, కొండేటి తాతాజీ, కటకంశెట్టి సాయి, కడలి త్రిమూర్తులు, గజ్జరపు ఫణి, వాటాల రామారావు పలువురు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## నాణ్యత లేకుండా అచ్చన్నపాలెం వద్ద జాతీయ డ్రైనేజీ నిర్మాణం



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిధి: ధర్మవరం నుండి రాజమహేంద్రవరం ఎక్స్ప్రెస్ వే జాతీయ రహదారి నిర్మాణం, అనుబంధ నిర్మాణాలైన కల్వర్టుట్లు, డ్రైనేజీలు వంటి నిర్మాణాల్లో జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ ఎ ఐ) ప్రాజెక్ట్ డైరెక్టర్ స్థానిక రాజకీయ నాయకులతో కుమ్మక్కయి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాతీయ రహదారి ప్రాధికార సంస్థ నాణ్యత ప్రమాణాలను విస్మరించి అస్తవ్యస్తంగా ,ఇష్టానుసారంగా డ్రైనేజీ నీ నిర్మించడం వల్ల వరద నీరు ,వర్షపు నీరు అచ్చన్నపాలెం గ్రామాన్ని ముంపుకు గురిచేస్తుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంస్థ పిడి స్థానిక అధికార పక్ష నాయకులతో కుమ్మక్కై గ్రామ సర్పంచ్ జాలిపర్తి రత్తయ్య కు చెందిన వ్యవసాయ భూముల వద్ద, కమర్షియల్ భూముల వద్ద భారీ ఎత్తున డ్రైనేజీ నిర్మాణం చేపట్టారని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు దండమూడి శ్రీనివాస్, పూలే అంబేద్కర్ సంస్థ జిల్లా నాయకులు ( పర్స్ )పిల్లి కాంతారావులు విమర్శించారు. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం నిర్దేశించిన మెజర్మెంట్లను పరిగణన లోకి తీసుకోకుండా ,గ్రామం ప్రజలు లేనిచోట నల్లజర్ల వైపు అక్రమంగా నిర్మాణం చేశారని వారు ఆరోపించారు. గతంలో వరద నీరు డ్రైనేజీల్లోకి చేరి లీకేజీలు జరిగి పారుతోందని విమర్శించారు. డ్రైనేజీ పనుల నిర్మాణంలో ఉన్న కార్మికులు బస చేస్తున్న యజమాని స్థలం వద్ద చర్చ్ వద్ద డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రజా ధనాన్ని పీడీ దుర్వినియోగం చేశారని వారు విమర్శించారు.

## చర్చి అభివృద్ధికి పర్వతనేని పండు లక్ష విరాళం



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ముసునూరు మండలం రమణక్కపేట గ్రామపంచాయతీ శివారు కంద్రిక దిగవల్లి గ్రామంలోని చర్చ్ అభివృద్ధికి బుధవారం టిడిపి యువనేత పర్వతనేని గంగాధర్ (పండు) లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. చర్చి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏటా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఏసుక్రీస్తు ప్రబోధానుసారం "నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపుము" అనే రీతిలో ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ, ఆదరించడంతోపాటు, పేదలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు. భక్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

## పొడిగించిన జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం



కారంపూడి...మార్చ్01...ప్రజాపాలన... ప్రతినిధి...: పట్టణంలోని జనసేన పార్టీ నాయకుడు ఎన్ఎంకె నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్చి ఒకటి నుంచి మూడో తారీకు వరకు పొడిగించడం జరిగిందని జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సభ్యత్వ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అన్నారు.

## మార్చ్ బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ 32వ ఎడిషన్ మెడీకాల్ ఎక్స్ పో

Medicall
hospital needs expo

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : మెడ్ ఎక్స్పర్ట్ బిజినెస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద బీ2బీ మెడికల్ ఉపకరణాల ట్రేడ్ ఫెయిర్ అయిన మెడీకాల్ మార్చి 17 నుండి 19 వరకు హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో జరుగుతుంది. ఈ మెడీకాల్ 32వ ఎడిషన్ సర్జికల్ కాటన్ నుండి అధునాతన ఇమేజింగ్ పరికరాలు, శస్త్రచికిత్సా ఉపకరణాల వరకు ఆసుపత్రిలోని అన్ని అవసరాలపై దృష్టి పెడుతుంది.మెడీకాల్ వారు షోస్టాపర్ అయిన ఒక ఇంటరాక్టివ్ బ్రెయిన్ స్టార్మ్ కూడా నిర్వహిస్తున్నారు. మెడీకాల్ లో, వైద్యం నిర్వహణ కలిసి మేధోపరంగా ఉత్తేజపరిచే సెమినార్లు, వర్క్షాప్లు, అన్కాన్ఫరెన్స్ లు, ఆసుపత్రులని నడపడంలోని వ్యాపార అంశాలపై పరిజ్ఞానాన్ని పొందడానికి, వ్యాప్తి చేయడానికి మెడికల్ ఫ్రైటర్నిటీ కోసం ఓపెన్ డిస్కషన్ సెషన్లని అందిస్తుంది. మెడీకాల్ బ్రెయిన్స్టార్మ్ లోని ఇంటరాక్టివ్ హెల్త్ కేర్ ఇంటెలిజెంట్సియా క్లుప్తంగా జ్ఞానాన్ని అందిస్తుంది. హెల్త్కేర్ పరిశ్రమలో ఉపయోగించే కొత్త నైపుణ్యాలు, సాంకేతికతలపై ప్రత్యక్ష అనుభవాన్ని ప్రేరేపిస్తుంది.ఎక్స్ పో గురించి మాట్లాడుతూ "ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన చిన్న, మధ్య తరహా ఆసుపత్రుల యజమానులు అర్హత కలిగిన పర్చేజ్ మేనేజర్లను కలిగి ఉండలేరు. ఈ ఆసుపత్రుల యజమానులందరినీ కలవడానికి పరికరాల కంపెనీల వద్ద తగినంత సేల్ఫోర్స్ కూడా లేదు. నేను నా ఆసుపత్రి కోసం కష్టాన్ని ఎదుర్కొన్నాను కాబట్టి, మెడీకాల్ అన్ని పరికరాల తయారీదారులని ఒకే చోటుకి చేరుస్తుందని నేను అనుకున్నాను," అని మెడీకాల్ వ్యవస్థాపకులు, సీఈఓ ఎస్ మణివణ్ణన్ అన్నారు.


SNEHA CLUB · SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 02, మార్చి 2023

# ప్రజల కోసం సైన్స్

ప్రజల కోసం సైన్స్, దేశ స్వావలంబన కోసం సైన్స్, ప్రపంచ శాంతి కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, పర్యావరణం కోసం సైన్స్...అనే లక్ష్యాల సాధన కోసం జన విజ్ఞాన వేదిక 35 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ కృషి చేస్తోంది. శాస్త్రీయ సమాజ నిర్మాణం పరమావధిగా పాటుపడుతూ నిరంతరం వైవిధ్య భరిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శాస్త్రీయ సమాజ నిర్మాణానికి అవరోధంగా నున్న నిరక్షరాస్యతను నిర్మూలించాల్సిన అవసరాన్ని గుర్తించి, బాధ్యతతో లక్షలాది స్వచ్ఛంద కార్యకర్తలను తయారుచేసింది. వారికి శిక్షణ ఇచ్చి కళాజాతాల ద్వారా ప్రజలలో చదువుకోవాలనే కోరికను రగిలించింది. కోట్లమంది నిరక్షరాస్యులను అక్షర కేంద్రాలకు నడిపించింది. ఎర్నాకులం నుండి ఆంధ్రావని దాకా సాగిన సాక్షరతా ఉద్యమంలో మమేకమై సాగింది. సాక్షరతా చైతన్యంతో అక్షర కేంద్రాలలో మహిళలు మద్యపాన నష్టాలను గుర్తించారు. మా ఊరికి సారా వద్దని దూబగుంట రోశమ్మ చేసిన పోరాటం రాష్ట్రమంతా వ్యాపించింది. జన విజ్ఞాన వేదిక వారికి అండగా నిలిచింది. అనేక నిర్బంధా లను తట్టుకొని నిలబడింది. ఈ ఉద్యమం రాజకీయ అంశంగా మారి ప్రభుత్వాలు మారే పరిస్థితి ఏర్పడింది. సారా వ్యతిరేక ఉద్యమంలో సంఘటితమైన మహిళలు ఆర్థిక పరిపుష్టి కొరకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇది వేలాదిగా పొదుపు సంఘాల ఏర్పాటుకు, మహిళా సాధికారతకు ఉపయోగపడింది. ఆ తరువాత రాజకీయ పరిస్థితులు మారి మద్యపాన నిషేధం ఎత్తివేయబడింది. అయినా తూర్పు గోదావరి జిల్లాలో జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేసిన మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ విభాగం చేస్తున్న అవగాహనా, ప్రచార కార్యక్రమాలు నేడు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. నేడు కొంతమంది సూడోసైన్స్‌ను విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. పురాణ కాలంలోనే ప్లాస్టిక్ సర్జరీ వుందంటూ ప్రజలను నమ్మించాలని చూస్తున్నారు. ఇటువంటి రుజువు లేని అశాస్త్రీయ అంశాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ నిజమైన సైన్స్ ప్రజల ప్రగతికి ఎలా దోహదం చేసిందో జెవివి ప్రచారం చేస్తోంది. "దేశమంటే మట్టి కాదోయ్ ...దేశమంటే మనుషులోయ్" అనే గురజాడ మహాకవి స్ఫూర్తితో ఈ దేశం మనది ఈ దేశాన్ని కాపాడుకుందాం అని, సైన్స్ ప్రజల కోసమే అని చాటిచెప్పింది జన విజ్ఞాన వేదిక. రాష్ట్రం లోని వేలాది గ్రామాలలో 'జన జాగరణ' పేరుతో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి మౌలిక విషయాలపై 'హమారా దేశ్' కార్యక్రమంలో రోజుల తరబడి ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించింది. దేశాన్ని తెలుసుకుందాం – దేశాన్ని మార్చుకుందాం (దేశ్ కో జానో – దేశ్ కో బదలో) అంటూ మేధావులను దేశ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసింది. రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కీలకమైన సహజ వాయువు విషయంలో రిలయన్స్ సంస్థ చేసిన అన్యాయాన్ని ఆనాడే ఎండగట్టడానికి 2007లో జీపు జాతాలను నిర్వహించింది. గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి కౌన్సిల్‌లో తీర్మానం ఆమోదించబడేటట్లు చేసింది జన విజ్ఞాన వేదిక. ఆస్తమా వ్యాధిగ్రస్తులతో చెలగాటమాడుతూ హైదరాబాదులో బత్తిన సోదరులు వేసే చేపమందు శాస్త్రీయతను జన విజ్ఞాన వేదిక ప్రశ్నించింది. ప్రయోగశాలలో పరిశీలింపచేసి చేప మందుకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేసింది. ప్రజా చైతన్య, అవగాహనా కార్యక్రమాలు చేపట్టింది. అన్ని ప్రయోగశాలల్లో చేపమందులో ఆస్తమా నివారణ గుణాలు లేవని తేల్చి చెప్పడంతో వారు చట్టం నుండి తప్పించుకోడానికి "మందు కాదు..ప్రసాదం" అని చెప్పడం జరిగింది. చేపమందు కోసం లక్షలలో వచ్చే జనం సంఖ్య వేలకు పడిపోయింది. చేపమందుపై కరపత్రాన్ని అందరికీ పంచింది. డాక్టర్లను కలిసి అభిప్రాయ సేకరణ నిర్వహించింది. ప్రతి సంవత్సరం పత్రికా ప్రకటనల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నది. ప్రజారోగ్యాన్ని వ్యాపారం చేస్తూ లక్షలాది కోట్ల రూపాయలను దోస్తున్న మందుల కంపెనీల మాయా జాలాన్ని "మందులా! మారణాయుధాలా!!" అని ప్రశ్నించింది జన విజ్ఞాన వేదిక. మార్కెట్లో ఉన్న ఎన్ని మందులు అవసరమో వివరించి చెప్పింది. ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లో వుండాలని "ఆరోగ్య దీపం" కార్యక్రమాలు నిర్వహించింది. "ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడుకుందాం – ప్రజారోగ్యాన్ని పరిరక్షించుదాం" అనే నినాదంతో రాష్ట్రంలోని అనేక సంస్థలతో కలిసి ప్రజారోగ్య ఉద్యమం జన స్వాస్థ్య అభియాన్ కృషి కొనసాగిస్తున్నది. జె.వి.వి ఆవిర్భావం నాటి నాయకులు, భద్రాచలం పూర్వ ఎంపి డా.మిడియం బాబూరావు ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో గ్రామ సర్వేలు నిర్వహించింది. అందరికీ ఆరోగ్యంపై సంతకాల సేకరణ కార్యక్రమం చేసింది. గిరిజన బాల మేళాల ద్వారా సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ, ఆరోగ్య జాగ్రత్తలు చెప్తూ వారిలో వున్న మూఢనమ్మకాలను పోగొట్టింది. "కూల్ డ్రింక్స్ కావు అవి కిల్లర్ డ్రింక్స్" అని శీతల పానీయాలలో మేలు కన్న కీడు ఎక్కువ వున్నది అని ప్రచారం చేసింది జన విజ్ఞాన వేదిక. కూల్ డ్రింక్స్‌లో ఆరోగ్యానికి హానిచేసే పదార్థాలు ఉన్నాయని నిరూపించి వాటిలోని కుళ్ళును బయట పెట్టింది. కూల్ డ్రింక్స్ పేరుతో బహుళజాతి సంస్థలు వేల కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాయని వివరించింది. మజ్జిగ, నిమ్మ నీళ్ళు, పండ్ల రసాల వాడకం వలన శీతల పానీయాల వల్ల జరిగే హాని జరగదని, మన రైతులకు బాసటగా నిలిచి వ్యసాయ రంగానికి మేలు చేయవచ్చని తెలియజెప్పింది. ఆ కృషి ఫలితంగా అన్ని విద్యా సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కూల్ డ్రింక్స్ అమ్మకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెం. 921 ద్వారా నిషేధించింది. మూఢనమ్మకాల నిర్మూలన చట్టం చేయాలని మహారాష్ట్రలో ఉద్యమించిన డాఎధభోల్కర్‌ని మతోన్మాద మూకలు హత్య చేసిన ఆగస్ట్ 20వ తేదీని జాతీయ దృక్పథ దినోత్సవంగా జరుపుతోంది. అంతేగాక అన్ని ప్రాంతాలలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(హెచ్)కు అనుగుణంగా జాతి మొత్తం శాస్త్రీయ ఆలోచన కలిగివుండాలని కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 1988 ఫిబ్రవరి 28న జన విజ్ఞాన వేదిక ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించింది. ప్రతి సంవత్సరం ఈ రోజు జాతీయ సైన్సు దినోత్సవం, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం జరుపుతూ ప్రజల చెంతకు సైన్స్ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఉన్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ, ప్రజా శ్రేయస్సును గాలికి వదిలేస్తున్న నేటి పరిస్థితుల్లో జన విజ్ఞాన వేదిక బాధ్యత, పని మరింత పెరిగింది. ప్రజలను సమస్యల నుంచి మళ్లించడానికి, ప్రజల్లో హిందూ మతోన్మాద విధానాలను పెంచి పోషిస్తూ అనైక్యతను, అభద్రతా భావాన్ని పెంచి పోషిస్తున్న ఈ తరుణంలో జన విజ్ఞాన వేదిక విస్తరణ, ప్రచారం మరింత పెంచాల్సిన అవసరం ఏర్పడింది. జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ వైపు కృషి పెంచుదాం. చేయి చేయి కలిపి మన లక్ష్యాల సాధనకు పాటుపడదాం.

# క్రోనీ విధానాలు, 'జాతీయ ప్రయోజనాలు' అనే భ్రాంతి




స్టాక్ మార్కెట్ జూదానికి ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ఒడ్డడం వలన కలిగే పర్యవసానాలు చాలా అవాంఛనీయ మైనవిగా ఉంటాయి. అదానీ షేర్ల పడిపోవడం కొనసాగితే మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లుతుంది. దాని వలన అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా మార్కెట్ నుండి పెట్టుబడులు సేకరించడం దుస్సాధ్యం అవుతుంది. దాని వలన పెట్టుబడులు పెట్టే క్రమం దెబ్బతింటుంది. ప్రస్తుతం నడుస్తున్న, త్వరలో మొదలు కానున్న మౌలిక వసతుల రంగ ప్రాజెక్టులు పూర్తి కావడం కష్టం అవుతుంది. కాబట్టి అదానీ ప్రయోజనాలు గనుక దెబ్బ తింటే దేశానికే నష్టం అనే చిత్త భ్రమ ఇక్కడి నుండే మొదలౌతుంది. కాని ఈ పరిస్థితి ఏ విధంగా ఉత్పన్నం అయ్యింది? కేవలం ఒక్కరి చేతుల్లో సంపద కేంద్రీకరించబడడం, అందుకు ప్రధాని కార్యాలయం నేరుగా తోడ్పాటు, ఆశ్రయం కల్పించడం మాత్రమే ఈ పరిస్థితికి కారణాలు. అదానీ గ్రూపు కంపెనీలపై హిండెన్‌బర్గ్ సంస్థ ఇచ్చిన నివేదిక చూపించిన ప్రభావంతోను, దానికి భారత ప్రభుత్వం రాజకీయంగా స్పందించిన తీరుతోను భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం చవి చూస్తున్న కొన్ని ఆందోళనకరమైన ధోరణులు బైటపడ్డాయి. భారత ప్రభుత్వం బడా పెట్టుబడికి రక్షణగా స్పందించిన విధానం అంత ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. నిజానికి గత రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రభుత్వం చేస్తున్నది అదే. ఇక ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అనేది కూడా అంత కొత్తదేమీ కాదని మనదేశంలో ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు మధ్య ఉండే సంబంధాల చరిత్రను పరిశీలించేవారికి తెలుస్తుంది. ఈ దేశంలో గుత్త పెట్టుబడిదారులు అమలులో ఉండే నియమ నిబంధనలను ప్రమాదకరమైన రీతిలో ఉల్లంఘించినప్పుడు వారిని అదుపు చేయవలసివచ్చిన సందర్భాలలో ఏదో ఒక విధంగా వారికి ప్రయోజనాలు చేకూరేలా వ్యవహరిస్తూ, పాలకులు జాతీయ ప్రయోజనాలకు ద్రోహం చేస్తూనే వున్నారు. తక్కినవారిని పక్కకు నెట్టి అత్యధిక ప్రయోజనాలను తమ స్వంతం చేసుకోడానికి అమలులో ఉండే నియమ నిబంధనలను మసి పూసి మారేడుకాయ చేయడం, అందుకోసం రాజకీయ అధినేతతో అత్యంత సన్నిహిత సంబంధాలను నెరపడం ఈ బడా పెట్టుబడిదారులకు మొదటినుంచీ అలవాటే. నయా ఉదారవాద విధానాల అమలు మొదలయ్యే మునుపు కొన్ని రంగాలలో కొద్ది బడా వ్యాపార సంస్థలమీదే అతి ఎక్కువగా ఆధారపడవలసిన సందర్భాలు తటస్థించినప్పుడు దానిని లోతుగా పరిశీలించిన దరిమిలా ఈ వ్యవస్థ రూపొందించిన నియమ నిబంధనలు గౌరవింపబడేటట్టు చేయవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అలా ఏర్పరచిన కట్టుబాట్లను సైతం అతిక్రమించడం, బడా గుత్త పెట్టుబడిదారులు మరింత ఎక్కువగా ఆర్థిక సంపదను పోగేసుకోవడం కొనసాగింది. బడా కార్పొరేట్లకు, అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు నడుమ ఉండే సన్నిహిత సంబంధాలతో పరిశ్రమాధిపతుల్ని క్రమశిక్షణలో ఉంచడం మాత్రం సాధ్యం కాలేదు. కొన్ని తూర్పు ఆసియా దేశాలలో అభివృద్ధి జరిగిన దశలో ఆవిధంగా చేయగలిగారు కాని మన దేశంలో మాత్రం అది కుదరలేదు. పెట్టుబడిదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించినందుకు లేదా వారు నిబంధనలను పాటించనప్పుడు కావాలనే పట్టించుకోకుండా ఉన్నందుకు ఆ యా రాజకీయ పార్టీలకు ఆర్థిక తోడ్పాటు అందుతూ వచ్చింది. ప్రభుత్వం ద్వారా బడా పెట్టుబడిదారులు పొందే రాయితీల, ఇతర ప్రయోజనాల రూపంలో పొందే ప్రజాధనం ఎంత ఉన్నా, దానిని ఉపయోగించుకుని దీర్ఘకాలంలో మార్కెట్‌లో పోటీని తట్టుకుని మన దేశం నిలబడగలిగేలా సామర్ధ్యాన్ని పెంచుకొనేందుకు అటు ప్రభుత్వం కాని, ఇటు బడా కార్పొరేట్లు కాని ఎటువంటి ప్రయత్నమూ చేయనేలేదు. ఐతే, ప్రభుత్వాలు కొంతమంది పెట్టుబడిదారులకు ప్రత్యేక ప్రయోజనాలు కల్పించడానికి పూనుకున్న పలు సందర్భాలలో బహిరంగంగా వేడివేడి చర్చలు జరిగేవి. అటువంటి సందర్భాలలో లోతుగా పరిశీలన జరిగేది. కాని ఇప్పుడు అలా జరగడం లేదు. ఎన్నికల బాండ్లు వచ్చాక ఎటువంటి చర్చలూ మనకి కనిపించడం లేదు. ఇప్పుడు అదానీ వ్యవహారం మీద దుమారం రేగుతున్నప్పుడు దేశంలోని అత్యున్నత పదవిని అధిష్టించిన వ్యక్తి ఆ చర్చను పూర్తిగా వేరే దిశలో పక్కదోవ పట్టించేవిధంగా జోక్యం చేసుకున్న తీరుకు ఈ దేశ ప్రజానీకం అందరూ ఆశ్చర్యపోతున్నారు. దేశ ప్రధాని తన అధికారాన్ని ఉపయోగించి ఒక వ్యాపార సంస్థకి అత్యధిక ప్రయోజనాలు కల్పిస్తూ తక్కినవారికి అవకాశం లేకుండా చేసిన విధానాన్ని, కొందరిని బలవంతంగా లొంగదీసుకున్న విధానాన్ని అనేకులు అనేక విధాలుగా ప్రశ్నిస్తున్నారు. ఆ విధంగా సాగుతున్న అవినీతి పద్ధతులను, తప్పుడు మార్గాల ద్వారా అదానీ కంపెనీల షేర్లను ఎక్కువ విలువ ఉన్నట్టు చూపించడాన్ని ప్రశ్నించడం అంటే అది భారతదేశం సాధించిన విజయాలను ప్రశ్నించడమే అని, ప్రపంచవ్యాప్త మదుపుదారుల ముందు భారతదేశాన్ని తక్కువ చేసి చూపడమే అని ప్రధాని వ్యాఖ్యానించారు. పార్లమెంటులో ఏ ప్రశ్న లేవనెత్తినా, తమకు మెజారిటీ ఉంది అన్న వాదనతో ఆ ప్రశ్నలను పట్టించుకోకపోవడమో, పక్కకు నెట్టివేయడమో, లేక బలవంతంగా తమ మాట నెగ్గించుకోవడమో పరిపాటి అయిపోయింది. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదం తెచ్చిపెట్టే ధోరణి. తమ పార్టీకి మెజారిటీ ఉంటే చాలు. ఇక ప్రజలకు ఏ విషయంలోనూ జవాబు చెప్పనవసరం లేదన్నమాట ! సరళీకరణ కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ యావత్తూ ఎటువంటి ఆర్థిక నిర్మాణ చట్రం పరిధిలో బిగించివేయ బడుతుందంటే అందులో ద్రవ్య పెట్టుబడి, కార్పొరేట్ల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా, ప్రజల ప్రయోజనాలుగా పరిగణించబడే పరిస్థితి ఏర్పడుతుంది. బడా కార్పొరేట్లు దేశ ఆర్థిక వ్యవస్థతో అంతకంతకూ మరింత ఎక్కువగా పెనవేసుకుపోతున్నారు. మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులు ఉపసంహరించబడుతున్నాయి. వాటి వాటాలు స్టాక్ మార్కెట్‌లో అమ్మకానికి పెడుతున్నారు. ఆ స్టాక్ మార్కెట్ పదే పదే కుదేలవుతూ, షేర్ల విలువలు కరిగిపోతున్నాయి. మదుపుదారులలో అవి తీవ్ర ప్రకంపనలు కలిగిస్తున్నాయి. ఈ పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యంగా లేదన్నదానికి సంకేతాలు. ఆర్థిక వ్యవస్థ లో అంతకంతకూ ద్రవ్య పెట్టుబడి పాత్ర పెరుగుతూ పోతోంది. ఆ స్టాక్‌మార్కెట్ జూదంలో కార్పొరేట్ల లాభాలు అంతకంతకూ పెరుగుతూంటే మరోపక్క అక్కడ సంభవించే నష్టాలు మాత్రం సామాన్య మదుపుదారుల నెత్తిమీద పడుతున్నాయి. ఈ విధంగా జరగడం దేశ ప్రయోజనాలకోసమే అన్న భ్రమ, కార్పొరేట్ల ప్రయోజనాలే దేశ ప్రజల ప్రయోజనాలు అన్న భ్రమ అంతకంతకూ మరింత బలపడుతోంది. ఇప్పుడు అదానీ పెట్టుబడులు దేశంలో ఎంత ఎక్కువగా ఉన్నాయంటే, స్వయానా ప్రధాని ఆదరణతో అవి ఎంత విస్తరించాయంటే, దాని పర్యవసానంగా ఇప్పుడు అదానీ కుప్పకూలడం అంటే భారతదేశమే కుప్పకూలడం అన్న ఆందోళన కలుగుతుందన్నమాట.

**మౌలిక వసతుల కల్పన రంగంలో అదానీ గ్రూపు**

సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీకి చెందిన క్యాప్ ఎక్స్ వద్ద ఉన్న గణాంకాల ప్రకారం అదానీ గ్రూపు ప్రస్తుతం చేపట్టినవి గాని, చేపట్టనున్నట్టు ప్రకటించినవి గాని మౌలిక వసతుల కల్పన రంగపు ప్రాజెక్టులు 191 దాకా ఉన్నాయి. వాటిలో సుమారు ఏడు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు ఉన్నాయి. ఇవి గాక ఇప్పటికి 123 పెద్ద ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి. వాటి విలువ లక్ష కోట్ల రూపాయలకు పైబడే ఉంటుంది. కొత్తగా పెట్టుబడులు పెడుతున్న ప్రాజెక్టులలో 13 పోర్టులు, 33 సౌర, పవన, జల విద్యుత్తు ప్రాజెక్టులు, 12 సాంప్రదాయ విద్యుత్తు ప్రాజెక్టులు, విద్యుత్తు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులు, సిమెంటు ప్రాజెక్టులు వంటివి ఉన్నాయి. భారీ ప్రాజెక్టుల పెట్టుబడులు రెండేళ్ళపాటు పెడతారు. ప్రస్తుతం కొనసాగుతున్న పెట్టుబడుల విలువ సుమారు 7.168 లక్షల కోట్లు. మన దేశంలో ఒక ఏడాదిలోపు పూర్తి అయ్యే మొత్తం ప్రాజెక్టుల విలువతో సమానమైన విలువ కల ప్రాజెక్టులు తాము చేపడుతున్నట్టు అదానీ గ్రూపు ప్రకటించింది. దానిని బట్టి భారతదేశంలో మౌలిక వసతుల కల్పన రంగంలో అదానీ గ్రూపు సంస్థలదే సింహభాగం అని స్పష్టం ఔతోంది. ఇక అదానీ గ్రూపు సంస్థల ఆర్థిక పరిస్థితి చూద్దాం. అదానీ గ్రూపు సంస్థల మొత్తం ఆస్తులకు, ఆ కంపెనీలు చెల్లించవలసిన దానికి మధ్య నిష్పత్తి 2021–22లో 0.74 గా ఉంది. మన దేశంలోని తక్కిన బడా కార్పొరేట్ కంపెనీల ఆస్తులు–అప్పుల నిష్పత్తితో పోల్చితే అదానీ గ్రూపు సంస్థలదే అతి తక్కువగా ఉంది. ఇక అప్పులకు, వాటాల విలువకు మధ్య నిష్పత్తి చూస్తే 1.5 నుండి 1.1 మధ్య ఉంది. తక్కిన బడా కార్పొరేట్ సంస్థలతో పోల్చితే ఇదే అత్యధికంగా ఉంది. దీనిని బట్టి అదానీ గ్రూపు సంస్థలు తక్కిన కార్పొరేట్ సంస్థలకన్నా చాలా ఎక్కువ మోతాదులో రుణాల మీద ఆధారపడి నడుస్తున్నాయని కనపడుతోంది. చాలా ఎక్కువ పెట్టుబడులు మౌలిక వసతుల కల్పన రంగంలో పెడుతున్నా, అదానీ సంస్థల స్థిరాస్తులలో పెరుగుదల రేటు తక్కిన సంస్థల (ఆర్థికేతర సంస్థల) కన్నా చాలా తక్కువగా ఉంది. ఇది ఆసక్తి రేకెత్తించే మరో అంశం. గత మూడేళ్ల కాలంలో తక్కిన ఆర్థికేతర సంస్థల స్థిరాస్తుల విలువ పెరుగుదల రేటు (2019 నుంచి 2022 మధ్య) 5.3 శాతం ఉంటే, అదానీ సంస్థల స్థిరాస్తుల పెరుగుదల రేటు మైనస్1.7 గా ఉంది. ఈ వాస్తవ వివరాలన్నీ దేశంలోను, బైట ఉన్న మదుపుదారులకు ఆందోళన తప్పకుండా కలిగించే అంశాలే. హిండెన్‌బర్గ్ నివేదిక కూడా అదానీ గ్రూపు సంస్థలు తలకు మించిన అప్పులు చేశాయని, వాటి షేర్ల విలువను కృత్రిమంగా పెంచి చూపించాయని ప్రధానంగా ఆరోపించింది. అందుకే ఆ నివేదిక బహిర్గతం అయ్యాక ఆ షేర్ల విలువలు భారీగా పడిపోయాయి. దాని ఫలితంగా అదానీ గ్రూపు సంస్థలు తాము ప్రకటించిన రూ.20,000 కోట్ల విలువ కల ఫాలో అప్ ఆఫర్ ను వెనక్కి తీసుకోవలసివచ్చింది. అంతేకాక, తమ రెవెన్యూ వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడి వ్యయం లక్ష్యాలను కూడా కుదించుకోవలసి వచ్చింది.

**'జాతీయ ప్రయోజనాలు అనే చిత్త భ్రమ'**

అదానీ కంపెనీల వాటాల్లో చిక్కుకున్న ఎస్‌బిఐ పెట్టుబడుల విలువ రూ. 27,000 కోట్లు వరకూ ఉంటుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడాలకు కూడా అదానీ షేర్లలో పెట్టుబడులు ఉన్నాయి. ఇక ఎల్.ఐ.సి పెట్టుబడులు రూ. 36,500 కోట్లు వరకూ ఉన్నాయి. ఐతే ఆర్థిక మంత్రితో సహా ఉన్నతాధికారులందరూ ఈ పెట్టుబడుల మోతాదు ఆ సంస్థలు తట్టుకోలేనంత ఎక్కువేమీ కాదని గట్టిగా చెప్పారు. ఒక వేళ అదానీ షేర్లు ఇంకా పడిపోయినా, ఎల్.ఐ.సి వద్ద బీమా క్లెయిములు చెల్లించడానికి కావలసినంత నిల్వలు ఉన్నాయని కూడా ప్రకటించారు. అదానీ గ్యాస్, అదానీ పోర్ట్స్ వంటి కంపెనీల్లో కూడా ఎల్.ఐ.సి పెట్టుబడులు ఉన్నాయి. మంత్రిగారు ఎంత నమ్మబలికినా, అదానీ షేర్ల విలువ ఇదే విధంగా పడిపోతూవుంటే ఈ ప్రభుత్వ రంగ సంస్థల షేర్ల విలువలు కూడా పడిపోక తప్పదు.

స్టాక్ మార్కెట్ జూదానికి ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ఒడ్డడం వలన కలిగే పర్యవసానాలు చాలా అవాంఛనీయమైనవిగా ఉంటాయి. అదానీ షేర్ల పడిపోవడం కొనసాగితే మదుపుదారుల విశ్వాసం సన్నగిల్లుతుంది. దాని వలన అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా మార్కెట్ నుండి పెట్టుబడులు సేకరించడం దుస్సాధ్యం అవుతుంది. దాని వలన పెట్టుబడులు పెట్టే క్రమం దెబ్బ తింటుంది. ప్రస్తుతం నడుస్తున్న, త్వరలో మొదలు కానున్న మౌలిక వసతుల రంగ ప్రాజెక్టులు పూర్తి కావడం కష్టం అవుతుంది. కాబట్టి అదానీ ప్రయోజనాలు గనుక దెబ్బ తింటే దేశానికే నష్టం అనే చిత్త భ్రమ ఇక్కడి నుండే మొదలౌతుంది. కాని ఈ పరిస్థితి ఏ విధంగా ఉత్పన్నం అయ్యింది? కేవలం ఒక్కరి చేతుల్లో సంపద కేంద్రీకరించబడడం, అందుకు ప్రధాని కార్యాలయం నేరుగా తోడ్పాటు, ఆశ్రయం కల్పించడం మాత్రమే ఈ పరిస్థితికి కారణాలు. అందువల్లనే పెట్టుబడుల కోసం ఒకే ఒక బడా కార్పొరేట్ సంస్థ మీద అతిగా ఆధారపడవలసిన పరిస్థితి దాపురించింది. కేవలం అదానీ కంపెనీల షేర్లు కిందా మీదా అయినంతమాత్రాన దేశానికి, సామాన్య ప్రజానీకానికి అదేమీ పెద్ద సమస్యగా మారదు. నిజానికి ఇటువంటి స్టాక్‌మార్కెట్ జూదంలో ఎక్కువగా దెబ్బ తినేది చిన్న మదుపరులే. పెద్ద మదుపుదారులకి ఆ యా కంపెనీల లోపల జరుగుతున్న వ్యవహారాల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుతూనే వుంటుంది. అంతే కాదు, ఇలా తరుచూ షేర్ల సూచిక పడిపోవడం, మళ్ళీ పెరగడం అనే ప్రక్రియ క్రమంగా కొద్దిమంది చేతుల్లో పెట్టుబడులు కేంద్రీకృతం కావడానికి దోహదం చేస్తుంది కూడా. అందుకనే ప్రస్తుతం అదానీ ఉదంతం తర్వాత కూడా ఏ విధంగా జోక్యం చేసుకుంటే స్టాక్ మార్కెట్ విశ్వసనీయత పెరుగుతుంది? అన్న కోణం నుంచే చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత నయా ఉదారవాద చట్రం పరిధిలోనే పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ ఆర్థిక వ్యవహారాలు అన్నీ సజావుగానే సాగుతున్నట్టు చిత్రీకరించడానికి, ఏదో విధంగా జాతీయ, అంతర్జాతీయ మదుపుదారులలో విశ్వాసాన్ని నెలకొల్పడానికి తంటాలు పడుతున్నారు. కాని ఈ విధమైన పరిస్థితి ఉత్పన్నం కావడానికి మూలకారణాలైన సంపద కేంద్రీకరణ, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ప్రపంచ పెట్టుబడిదారీ విధానంలోని వ్యవస్థీకృత అంతర్భాగాలే. అందుచేత ఇప్పుడు మొత్తం ఆర్థిక వ్యవస్థనే పూర్తిగా చక్కదిద్దడం, అందులో భాగంగా స్పెక్యులేటివ్ లావాదేవీలను పూర్తిగా నియంత్రించడం జరిగితేనే సరైన పరిష్కారం దొరుకుతుంది.

# శోభాయమానంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీవిజయదుర్గ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవం



ఏలూరు జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: జంగారెడ్డిగూడెం పట్టణంలోని పాత ఆంధ్రాబ్యాంక్ వీధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీవిజయదుర్గ అమ్మవారితో పాటు పంచభూత మరకత లింగేశ్వరస్వామి మరియు తొమ్మిది దేవతామూర్తుల ప్రతిష్టా కార్యక్రమం ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మూడా రామమోహన రావు ,ఉపాధ్యక్షులు కందులపాటి శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు,గుడిమెట్ల యుగంధర్,కందులపాటి సురేష్, గుడిమెట్ల సత్యనారాయణ(జీ ఎస్), కర్పూరం మహేశ్వరరావు,గెడ్డం శ్రీనాథ్,యర్రం ఉదయ్ కుమార్, వందనపు అప్పలరాజు,కర్పూరం తుకారం,తొంటా శ్రీనివాసరావు, బిక్కిన మోహన్ బాబుతో కూడిన కమిటీ నేతృత్వంలో శోభాయమానంగా బుధవారం ఉదయం 9:09 నిముషాలకు మారిశెట్టి అంజన్ కుమార్,ఉదయశ్రీ దంపతులచే కలశస్థాపన చేయడంతో ప్రారంభమయ్యింది. వీరంపాలెం శ్రీబాలా త్రిపురసుందరీ పీఠం ఆధ్యాత్మిక సేవా ప్రతినిధి ఈమని శశి కుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం విశ్రాంత ప్రధానాధికారి దోర్భల ప్రభాకరశర్మ అద్వర్య పర్యవేక్షణలో 11 మంది వేద పండితులచే 4 రోజులు జరగనున్న శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమంలో ముందుగా ఉదయం 8:01 నిముషాలకు గ్రామ మధ్యస్తంగా కొలువైయున్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారి దివ్యసన్నిధి నుండి సప్తనదీ జలాలతో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య జై విజయ దుర్గా,జై జై విజయదుర్గా నామస్మరణతో అష్టోత్తర కలశాలతో శోభయాత్రగా 300 పైగా ముత్తైదువులు శోభాయాత్రగా నూతన ఆలయంకు పట్టణ ప్రధాన వీధుల గుండా చేరుకున్నారు. ముందుగా శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించిన ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు ముత్తైదువులు అమ్మవారి దర్శనం మరియు నీరాజనం స్వీకరించారు. గంగానమ్మ ఆలయ కమిటీ సహకారం అందజేశారు. ప్రత్యేక వాహనంలో దేవతా మూర్తులను ఉంచి శోభాయాత్ర సాగింది. దోర్భల ప్రభాకరశర్మ మాట్లాడుతూ శోభాయాత్ర అనంతరం విఘ్నేశ్వర పూజ,పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన, ఋత్విక్ వరుణ,సకల దేవత ఆవాహన మంటప ఆరాధన, సూర్యనమస్కారాలు,చండీ పారాయణ,మహాలింగార్చన కార్యక్రమాలు పూర్తిచేసి అధివాసాలు ప్రారంభించామని తెలిపారు. దేవతా మూర్తులకు సప్త నదీ జలాలతో జలాదివాసం, సాయంత్రం క్షీరాధివాస కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమని శశికుమార్ మాట్లాడుతూ జలాధివాసం మరియు క్షీరాధివాసం వల్ల అమ్మవారికి, దేవతామూర్తులకు వేదమంత్రాల మధ్య మంత్రించిన జలంతో మరియు పాలతో విశేషంగా ప్రోక్షణ చేయడం వలన మూర్తుల్లో ఎలాంటి దోషాలు ఉన్నా, తొలగి ప్రతిష్టకు యోగ్యత లభిస్తుందని తెలిపారు. సాయంత్రం ఆరుగంటల నుండి శ్రీరుద్ర సహిత చండీహోమం జరిగింది. గొర్తి సుబ్రమణ్యశర్మ చే ఆధ్యాత్మిక ప్రవచనం జరిగిన అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు, చతుర్వేద పారాయణ, దర్బారు సేవ,తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. రెండవ రోజు కార్యక్రమం దైవజ్ఞుల నిర్దేశం మేరకు రూపొందించిన అంశాలతో జరుపుతూ ధాన్యాధివాసం, వస్త్రాధివాసం, పుష్పాధివాస క్రతువులు జరుగుతాయని మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో చిన్ని రామ సత్యనారాయణ, ధనకుమార్, వీర్రాజు,చందు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శోభాయాత్ర తో శోభాయమానంగా ప్రతిష్టా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

## లలితా సహస్రనామ అంతరార్థంపై జంగారెడ్డిగూడెం పిరమిడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 న ఆత్మజ్ఞాన ధ్యానం ఒకరోజుశిక్షణ



ఏలూరు జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: జంగారెడ్డి గూడెం ది పిరమిడ్ స్పిరిట్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక శేషాద్రి నగర్ లోని శ్రీగౌరీసుభద్ర పిరమిడ్ ధ్యానమందిర అనుబంధ మైత్రేయ మందిరంలో మార్చి 5,ఆదివారం ఉదయం 9:30 నుండి 4:30 వరకూ విజయవాడ కు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ జీ శ్రీదేవి శిక్షకురాలిగా పాల్గొని "లలితా సహస్రనామ–అంతరార్థం"అనే అంశంపై ఒకరోజు ఆత్మజ్ఞాన ధ్యానఒకరోజుశిక్షణ కార్యక్రమం జరుగుతుందని పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్ష,కార్యదర్శిలు కాకి రామకృష్ణ, తటవర్తి కృష్ణ తెలిపారు. ప్రతీ నెలా మొదటి ఆదివారం పిరమిడ్ ట్రస్ట్ నిర్వహించే ఒకరోజు శిక్షణలో భాగంగా మార్చి 5,ఆదివారం ఈ కార్యక్రమం ట్రస్ట్ చేపట్టిందని శిక్షణలో పాల్గొన్న వారికి మధ్యాహ్నం సాత్వికశాఖాహార భోజనం అందించనున్నామని ధ్యానులు,ఆధ్యాత్మిక సాధనాపరులు ఈ కార్యక్రమంలో పాల్గొనవల్సినదిగా ట్రస్ట్ ప్రతినిధులు కోరుతూ ఆహ్వానించారు.

## మాధురి విద్యాసంస్థల్లో సైన్స్ సంబరాలు...



గొల్లప్రోలు,:ప్రజాపాలన ప్రతినిధి: గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక మాధురి విద్యాలయం నందు సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సృజనాత్మకతను వెలికితీసే వివిధ రకరకాల వైవిధ్యమైన,ఆకర్షణమైన సైన్స్ నమూనాలను (ప్రాజెక్ట) రూపొందించారు. ఇందులో భాగంలో విద్యార్థులు రామన్ ఎఫెక్ట్స్,వాతావరణ కాలుష్య నివారణ నమూన, రోబోటిక్ నమూన, సోలార్ సిస్టమ్,కాలాలకు సంబంధించి నమూనాలను,కృత్రిమ విద్యుత్ ఉత్పత్తి నమునాలు, సూర్యరశ్మి ద్వారా పంటలు పండించే నమునాలు,ట్రాఫిక్ ఎడ్యుకేషన్, మానవ అవయవల సమూనాలు మొదలైనవి తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాధురి విద్యా సంస్థల చైర్మన్ కడారి తమ్మయ్యనాయుడు మాట్లాడుతూ... సి.వి.రామన్ గురించి వివరించి,నేటి కాలంలో సైన్స్ వల్ల అనేక ఉపయోగాలున్నాయని,వాటిని మనం చక్కగా వినియోగించుకోవాని వివరించారు. అంతేగాక పాఠశాల విద్యార్థుల సృజనాత్మకతను మెచ్చుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాధికా మాట్లాడుతూ... సైన్స్ వల్ల భావితరం పురోగతి సాధ్యపడుతుందని, అందువల్ల మన అభివృద్ధికి సైన్స్ కారణమని,ఇంకా మనం అభివృద్ధిలో ముందుండాలని,మన అభివృద్ధికి సైన్స్ ని వారధిగా చేసుకోవాలనే వివరించారు. ఈ కార్యక్రమంలో మాధురి విద్యా సంస్థల డైరెక్టర్ కడారి సీతాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేషెంట్లు అవసరాల నిమిత్తం షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రికి కుర్చీలు ఆందజేత: చుక్కపల్లి అరుణ్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఆస్పత్రికి విచ్చేస్తున్న పేషెంట్లకు అవసరాలు నిమిత్తం షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రికి 25 కుర్చీలు విరాళంగా అందించిన పాపులర్ షూ మార్ట్ గ్రూపు సంస్థల ట్రస్ట్ చైర్మన్ చుక్కపల్లి అరుణ్ కుమార్ దాతృత్వాన్ని మరవలేమని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రికి సూపరింటెండెంట్ డాక్టర్ వాణీశ్రీ కొనియాడారు. రోగులకు అవసరమైన కుర్చీలు ఇవ్వాలని కోరుతూ తాను చేసిన విజ్ఞప్తి కి వెంటనే స్పందించి కుర్చీలు అందించిన అరుణ్ కుమార్ సేవలు ఎందరికో ఆదర్శనీయంగా వుంటాయని వాణీశ్రీ అన్నారు. పాపులర్ షూ మార్ట్ ప్రధాన కార్యాలయం ప్రతినిధులు కె శ్రీనివాస్, సి హెచ్ రవేంద్ర కుమార్ ల ద్వారా బుధవారం ఉదయం ఆసుపత్రికి 25 కుర్చీలు చుక్కపల్లి అరుణ్ కుమార్ పంపించగా వాటిని ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణిశ్రీ కి అందించారు. ఈ సందర్భంగా దాతలకు వాణీశ్రీ కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ వాణిశ్రీ తో పాటుగా ఆసుపత్రి పలు విభాగాల వైద్యులు బిందు,నాగార్జున, శివప్రసాద్,హెడ్ నర్స్ రాజసులోచన,నర్సు రోజా ,సిబ్బంది,చుక్కపల్లి షూ మార్ట్ ప్రతినిధులు కె శ్రీనివాస్, సి హెచ్ రవేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరులో కాకినాడ యువతి దారుణ హత్య.. 16సార్లు కత్తితో పొడిచిన ప్రియుడు



కర్ణాటక ప్రజాపాలన ప్రతినిధి: బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు గురైంది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధమైందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లీలా పవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగం నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్లూర్‌లోని ఓ ప్రైవేటు లాబోరేటరీలో పనిచేస్తోంది. అదే లాబోరేటరీలో ఉద్యోగం చేస్తోన్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన దివాకర్ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. గత ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఇటీవల వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వాళ్లకు చెప్పగా.. పెళ్లికి వారు అంగీకరించలేదు. దీంతో గత రెండు నెలల నుంచి లీలా.. దివాకర్‌ను దూరం పెడుతూ వస్తోంది. ఇటీవల ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చయమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై కోపం పెంచుకున్నాడు. మంగళవారం రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడిచేశాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని దివాకర్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటనతో తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బెంగళూరు పోలీసులు వెల్లడించారు..

## రాములోరి నూతన ఆలయ నిర్మాణానికి భారీ విరాళం అందజేసిన శ్రీమంతుడు పాపారావు...



దేవరపల్లి :ప్రజాపాలన ప్రతినిధి: రావులపాలెం మండలం దేవరపల్లి శివారు మెరకపాలెంలో లోకకల్యాణార్థం గ్రామ శ్రేయస్సు కొరకు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత, కలియుగ దానకర్ణుడు బిరుదాంకితులు, ఆలమూరు శ్రీమంతుడు వంటిపల్లి పాపారావు రూ 1,01,116 భారీ విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి ప్రతిరూపమే శ్రీరామచంద్రుడు. సహనం, శాంతి, త్యాగం, శౌర్యం.. శ్రీరాముడు చూపిన మార్గమే. పరమత సహనం ఉందంటే అది ఆయన చూపిన దారే. అందుకే రామరాజ్యం అన్నారు. అన్ని మతాల వారు, ప్రాణకోటి సుఖంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. శ్రీరామచంద్రుని చల్లని ఆశీస్సులతో ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి భారీ విరాళాన్ని అందజేసిన పాపారావును ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అభినందించారు

## కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ డివిజన్లో పూడిక తీసే పనులు ప్రారంభించారు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ లో నూర్ హుల్ హాక్ వీధిలో4లక్షల 50 వేల పనులు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగింది. 53వ డివిజన్ లో ముఖ్యమైన డ్రైన్ వీధిలో వర్షాకాలానికి ముందు పూడికతీత పనులు ప్రారంభించడం వలన వర్షాకాలంలో మురుగునీటి పారుదల సాఫీగా సాగుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్ పార్టీ నాయకులు సమీర్, పడాల రాజేష్, మతీన్, జిల్లెళ్ల రామారావు, నల్లబెల్లి మోహన్, మహాదేవు హరిప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 63వ డివిజన్లో ఎమ్మెల్యే విష్ణు అభివృద్ధి చెందిన రోడ్డును ప్రారంభించారు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం. అభివృద్ధి పనులలో. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష్యులు మరియు సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే. మల్లాది విష్ణు. 63 వ డివిజన్ – ఋషి విద్యాలయం రోడ్డు, రాజీవ్ నగర్ నందు రూ.120 లక్షల వ్యయం తో అభివృధి పరచిన .రోడ్లనుప్రారంబించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ . మోదుగుల తిరుపతమ్మ, కో ఆర్డినేటర్ పసుపులేటి యేసు ,స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు గణేష్ . సిహెచ్ రవి.ముఖ్యనాయకులు,కార్యకర్తలు వివిధ సచివాలయం కన్వీనర్లు అభిమానులు పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ పెన్షన్ కానుక పంపిణిలో పాల్గొన్న వెల్లంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వైయస్ ఆర్ పెన్షన్ కానుక నగదును స్వయంగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి అందజేసిన మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. 1వ తేదీ కావడంతో 42వ డివిజన్ లోని శ్రీ వెంకట సాయిశ్రీ వృద్ధాశ్రమ సేవ సంఘం నందు ఉంటున్న వృద్దులు, వికలాంగుల వద్దకు స్వయంగా వెళ్లి పెన్షన్ డబ్బులను అందించిన మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి , సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటిరెడ్డి 43వ డివిజన్లో ఎంతో అభివృద్ధి చెందింది... ఇంకా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తా: వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్ భూపతి కోటిరెడ్డి 43వ డివిజన్ లో గడప గడపకు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ చాలా బాగా పని చేస్తుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలుఅందించడం జరుగుతుందన్నారు. గతంలో చంద్రబాబు ప్రజలకు ఏ మాత్రం కూడా మంచి చేయలేదన్నారు. నేడు అర్హత వున్నా ప్రతిఒక్కరికి పథకాలు ఇస్తున్నామన్నారు. గడప గడప కార్యక్రమాన్ని అంటారు విజయవంతం చేసారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విసిరిన సవాలు ను స్వీకరించే దమ్ము ఎవరికైనా ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్ లకు దమ్ము సవాలు స్వీకరించాలన్నారు. చంద్రబాబు కబ్జాల పరిపాలన చేశారన్నారు. రానున్న ఎన్నికలలు 175 స్థానాలలో వైకాపా గెలవబోతుందన్నారు.. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి డివిజన్ నాయకులు కార్యకర్తలు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,వివిధ కార్పొరేషన్లచేర్మెన్లు,డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీస్ మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పింఛన్ పెంపుతో కొండంత ధైర్యం: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున పింఛన్ల పంపిణీ జరుగుతోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 64వ డివిజన్ ప్రజాశక్తి నగర్లో వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ సామాజిక భద్రత పెన్షన్లు అందించడంలో దేశంలో ఏ రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ కు ధీటుగా లేదన్నారు. చంద్రబాబు పాలనలో ఎన్నికల ముందు వరకు కేవలం



రూ.వెయ్యి మాత్రమే పింఛన్ ఇచ్చే వారని గుర్తుచేశారు. కానీ నేడు ఒక్కొక్కరికీ రూ.2,750 చొప్పున అందిస్తుండటంతో అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. అలాగే పింఛన్ అర్హతను 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్లను ఇచ్చిందని.. కానీ ఈ ప్రభుత్వంలో 63.66 లక్షల మందికి అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం నెలకు రూ. 1,754 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే 26,418 మందికి ప్రతినెలా రూ. 7 కోట్ల 18 లక్షల 24 వేల 500 పింఛన్ రూపంలో అందిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలియజేశారు. తెలుగుదేశం హయాంలో పది రోజులు పడిగాపులు కాస్తే తప్ప పింఛన్ డబ్బులు చేతికి అందేవి కాదని కానీ ఈ ప్రభుత్వంలో లబ్ధిదారులు ఉన్న చోటుకే పింఛన్ అందించే విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తెల్లవారుజామున 6 గంటల నుంచే సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు 90 శాతం పింఛన్ల పంపిణీని పూర్తిచేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ పింఛన్ మంజూరు చేస్తూ.. సామాజిక పింఛన్లను రికార్డు స్థాయికి చేర్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్ర మంలో పీఓ యూసిడి కె.శకుంతల, సీడీఓ జగదీశ్వరి, వైసీపీ డివిజన్ కోఆర్డినేటర్ ఎస్.కె.ఇస్మాయిల్, అధ్యక్షులు జిల్లెల్ల శివ, నాయకులు యరగొర్ల శ్రీరాములు, అక్తిశెట్టి నారాయణ, పందిరి వాసు, మేడా రమేష్, చెక్కా నరసింహరావు, గురా ల యేసు బాబు, మీసాల రామకృష్ణ, అగురు త్రినాథ్, వెంకటేశ్వమ్మ, నాగమణి, అన్ని శాఖల అధికారు లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్ళపై దుష్టి పెట్టండి: మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ : పురపాలక సంఘ పరిధిలోని 2022 - 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నుల వసూళ్లపై మున్సిపల్, సచివాలయ సిబ్బంది దుష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ పట్టణంలోని పన్ను బకాయిలను ఈ నెల 25తేది లోపు 100 శాతం వసూళ్లు చేయలని సిబ్బందికి అదేశాలు జారిచేశారు. మార్చి 31 వరకు సెలవులో కూడా మున్సిపల్ కార్యాలయంలో టాక్స్ కలెక్షన్ కౌంటర్‌ను ఏర్పాటు చేయలన్నారు. ఈ సమవేశంలో మున్సిపల్ అసిసెంట్ కమిషనర్ రంగారావు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలి: డాక్టర్ ముల్లర్



కంచికచర్ల మార్చ్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండ ల పరిధిలో మోగులూరు గ్రామంలోని దైవ స్వరూపి చ ర్చి నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మండల సర్వస భ్య సమావేశము ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హి జ్కియా రాజు అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశ మునకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొక్కా జార్జి ముల్లర్ హాజరై మాట్లాడుతూ - కార్యవర్గ సభ్యులందరూ ఐక్యతతో సమర్థవంతంగాను, పారదర్శకంగాను పనిచేస్తూ మండలం పరిధిలో ఉన్న దైవ సేవకులు అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని సూచించారు. అనంతరం కంచికచర్ల మండల నూత న కార్యవర్గము 2023-24 సంవత్సరములకు గాను అధ్యక్షులుగా బంకా నెహెమ్యా, ప్రధాన కార్యదర్శిగా మాదుగుల రాజేష్, కోశాధికారిగా కొండూరు ముర ళి, ఉపాధ్యక్షులుగా జాన్, సుధీర్, బోయజు, సంయుక్త కార్యదర్శి మనోజ్, షాలేము తదితరులను నియమిస్తూ వారికి నియామక పత్రాలను గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సమావేశంలో కోస్టల్ కోఆర్డినేటర్ పా ల్ శంకర్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మాను యేల్ బి ఎస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి జోగి రమేష్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జోగి రమేష్ గారు మరోసారి పెద్దమనసు చాటుకున్నారు. పెడన పట్టణం 12 వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటిని సందర్శిస్తూ ఉన్న ఆయన ఒక ఇంట్లో అంధత్వంతో భాద పడుతున్న ఒక చెల్లెమ్మ ను చూసి చలించిపోయారు. వివరాలోకి వస్తే, పెడన పట్టణం 12 వ వార్డు కి చెందిన కోట వెంకటేశ్వర రావు కుమార్తె బూసం పూర్ణిమ చిన్నతనం నుంచి ఎడం కంటిలో సమస్య వల్ల పాక్షిక అంధత్వంతో బాధపడుతుంది. గత కొద్ది నెలల క్రితం అంతుపట్టని కంటి సమస్య వల్ల కుడి కన్ను కూడా పని చేయడం మానివేయడంతో ఆ యువతి పూర్తిగా చూపు కోల్పోయింది.స్థానికంగా ఎన్నో ఆసుపత్రులు చుట్టూ తిరిగినా ఆ చెల్లెమ్మ వ్యాధి నయం కాలేదు మరోవైపు ఖర్చులు పెరగడంతో వారి కుటుంబం ఆర్థిక స్థోమత సరిపోవకపోవడంతో ఆస్పత్రులకు వెళ్లలేక పోతున్నామని బాధితురాలు మంత్రి జోగి రమేష్ గారికి తెలిపారు.వెంటనే స్పందించిన మంత్రి జోగి రమేష్ విజయవాడ ఆరోగ్యశ్రీ కేంద్ర కార్యాలయ అధికారికి ఫోన్ చేసి ఆ చెల్లెమ్మకు నాణ్యమైన వైద్య సహాయం అందించాలని కోరారు. బూసం పూర్ణిమ కి ఇప్పటివరకు చేసిన చికిత్స వివరాలు పూర్తిగా తెలుసుకొని అవసరమైతే అధునాతన ఆసుపత్రిలో చికిత్స చేయించడానికి అవకాశాలు వెంటనే తెలుసుకోమని తన వ్యక్తిగత సహాయకులను పురమాయించారు.అవసరమైతే ఆ సోదరి వ్యాధి తీవ్రతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారి దృష్టిలో ఉంచుతామని, సంపూర్ణ వైద్య సహాయం అందేలాగా తాను కృషి చేస్తానని మంత్రి జోగి రమేష్ హామీ ఇచ్చారు.మంత్రిగారి దయాగుణం పట్ల, వారి దాతృత్వం పట్ల ఆ యువతి కుటుంబ సభ్యులే కాకుండా స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులందరికీ సాయం చేశాం: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



కంచికచర్ల మార్చ్1 ప్రజా పాలన ప్రతినిధి: మండలప రిధిలోని పరిటాల గ్రామంలో గడపగడపకు -మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ అవినీతికి తావు లేకుండా పలు సంక్షేమ పథకాలతో పాటు .. ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభి వృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే చెందుతుందని , రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావిస్తూ - అందరి సంక్షేమం ,అభ్యున్నతికై వైయస్ జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు సచివాలయ -వా లంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలను ఇంటి ముంగిటకే అందిస్తున్నారని చెప్పారు ప్రజా స మస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేస్తున్నట్లు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధం గా చర్యలు చేపట్టేలా ముందుకు సాగుతున్నా మన్నా రుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జో ష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివా స్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మ, నాయకులు చింతా రవీంద్ర, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నా రు .

## కవులూరులో గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత



జి.కొండూరు:మార్చి 01:(ప్రజా పాలన న్యూస్ ):మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ బుధవారం కవులూరులో రెండవ రోజు గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప,గడపకు వెళుతూ, గత ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమి లబ్ది పొందారో,ఈ ప్రభుత్వ హాయంలో సంక్షేమ పథకాలు ఏమి లబ్ది పొందారో? నివసితులకు వివరిస్తూ ముందుకు సాగారు. కుల-మతాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమ ప్రభుత్వ ప్రధానాధ్యేమన్నారు.గత ప్రభుత్వ హాయంలో ఆ వర్గాల వారికే లబ్ది పొందే వారిని, కానీ నేడు మన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమానన్యాయం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగానే కవులూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే వసంతను ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీకి ఎల్ఐసి గృహ రుణాలు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: ప్రజలకు సరైన ఇల్లు కావాలన్న కోరికను ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ తీర్చుతుందని ఎల్ఐసి రీజనల్ మేనేజర్ డి.జయప్రకాష్ బాబు చెప్పారు.మిగతా వాటికన్నా తక్కువ వడ్డీకి తమ సంస్థ రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.కేవలం 8.45 శాతం వడ్డీతో రుణాలు అందచేస్తున్నామని, ప్రాసెసింగ్ చార్జీలు రాయితీ ఇస్తున్నామన్నారు. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ రాజమండ్రి ఏరియా ఆఫీసును మెయిన్ రోడ్డు ఎల్.ఐ.సి.బిల్డింగ్ నుంచి ఇన్నీసుపేట ఆల్ఫా డిజిటల్ ఎదురుగా ఉన్న డోర్ నెంబర్ 36-10-25/1, లోకి బుధవారం మధ్యాహ్నం మార్చారు.ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ జయప్రకాష్ బాబు, రీజనల్ మార్కెటింగ్ హెడ్ వైవి రామకృష్ణారావు, మేనేజర్ ఆపరేషన్స్ ఆర్.విజయశ్రీ హాజరై కొత్త కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం జయప్రకాష్ బాబు మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రి ఆఫీసును ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఆధునిక సదుపాయాలతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు.వైజాగ్ పరిధిలో ఆరు బ్రాంచిలు ఉంటే వాటిలో రాజమండ్రి ఏరియా ఆఫీసు సిబ్బంది అత్యున్నత పనితీరుతో ముందుగానే వ్యాపార లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు.ఇప్పటికే సుమారు రూ.300 కోట్ల వ్యాపారం చేశారని,ఈ ఆర్థిక సంవత్సరం చివరకు రూ.500 కోట్ల వ్యాపారం చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని ఆయన చెప్పారు. రుణాల రికవరీ కూడా చాలా బాగా చేస్తున్నారని ఉద్యోగులను అభినందించారు.త్వరలో తునిలో బ్రాంచి ఏర్పాటు చేస్తామని జయప్రకాష్ బాబు చెప్పారు.రీజనల్ మార్కెటింగ్ హెడ్, వైవి రామకృష్ణారావు, మేనేజర్ ఆపరేషన్స్ విజయశ్రీ మాట్లాడుతూ రుణాల కోసం తమ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.తమ సిబ్బంది ఖాతాదారులకు సహకరిస్తారని తెలిపారు. రాజమండ్రిలో మంచి టీం కితాబు ఇచ్చారు.విలేకర్ల సమావేశంలో రాజమండ్రి ఏరియా మేనేజర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు: తోట సీతారామలక్ష్మి



భీమవరం, మార్చి1 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశంపార్టీలో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే వారికి పదవులు లభిస్తాయని జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో పట్టణ తెలుగుదేశపార్టీ నూతన కార్యవర్గ కమిటీ ఎంపికకు నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ భీమవరం పట్టణ సమీప గ్రామాలు చినఆమిరం, రాయలం, కొవ్వాడ అన్నవరం, తాడేరు మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ కోర్టులో ఉన్నందున ప్రస్తుత 39 వార్డులకు నూతన కమిటీల ఎంపిక జరుగుతుందని అన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీకోసం నిబద్ధతతో కష్టించి పనిచేసే వారిని పట్టణ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ పట్టణ కమిటీ అధ్యక్షస్థానాన్ని ఎక్కువమంది ఆశిస్తున్నందున 39 వార్డు అధ్యక్ష, కార్యదర్శులు అధ్యక్షుడిని ఎన్నుకోవాలని సూచించారు.రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ కమిటీలో విలీన గ్రామాలలోని కార్యకర్తలను, నాయకులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ కమిటీ కన్వీనరుగా తనకు సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కమిటీ అధ్యక్ష స్థానానికి మద్దుల రాము చిరుకూరి రామకృష్ణచౌదరి చల్లబోయిన సుబ్బారావు కటికల పల్లారావు ఇందుకూరి సుబ్రహ్మన్యరాజు బొక్క సూరిబాబులు పోటీ చేయడంతో నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు 39 వార్డుల అధ్యక్ష కార్యదర్శుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని నివేదికను రాష్ట్ర పార్టీనకు పంపనున్నామని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, నాయకులు మైలాబత్తుల ఐజాక్ బాబు, సయ్యద్ నసీమబేగం, ఎండి షబీనా, బి.పద్మ, చల్లబోయిన సుబ్బారావు, ఎద్దు ఏసుపాదం, గుణపూడి తిరుపాల్, ఎండి నౌషద్, మెంటే గోపి, కోండ్రు శ్రీనివాస్, పంతం వెంకటసతీష్, పామర్తి వెంకటరామయ్య, కటికల పల్లారావు, మద్దుల రాము, చిరుకూరి రామకృష్ణచౌదరి, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, బొక్క సూరిబాబు, కముజు హరిబాబు, కోళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం నిత్య అన్నదానానికి 800 లీటర్ల పాలు అందచేసిన ట్రస్టు బోర్డు మెంబెర్ నక్కా అశ్విని నాగేశ్వరరావు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,మండల కేంద్రమైన శంఖవరం గ్రామానికి చెందిన నక్కా అశ్విని నాగేశ్వరరావుని ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ గతంలో శంఖవరం గ్రామ సర్పంచ్ గా విశేష సేవలు అందించి ప్రజామన్ననలు పొందిన వారిని అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబెర్ గా నియమించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ రమా వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానానికి మరియు అన్నవరం దేవస్థానం దత్తత దేవాలయము అయిన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానమునకు అన్నదానం నిమిత్తము సుమారు 40000 రూపాయలు సొంత నిధులతో 800 లీటర్ల పాలు,పెరుగు డొనేషన్ గా అందచేశారు.ఈ సందర్భంగా అశ్విని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్వత నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆలయ అభివృద్ధికి సహకరించడమే తమ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏవో భ్రమరాంబ, పర్యవేక్షణ అధికారి కాపారపు శివ,పోల్నాటి లక్ష్మీనారాయణ, దేవస్థానం సిబ్బంది,దేవస్థానం అధికారులు పాల్గొని వారిని అభినందించారు.

## ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాద పూర్వకంగా కలిసిన దొడ్డ అంజిరెడ్డి



జగ్గయ్యపేట మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను స్వగృహం లో ఎన్టీఆర్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా విజయవాడకు చెందిన దొడ్డ అంజిరెడ్డి నియమితులైన సందర్భంగా బుధవారం సామినేని ఉదయభానుని,వారి తనయులు నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబుని ఆయన మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భానుకి పుష్పగుచ్చమిచ్చి అనంతరం భాను ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు

## బొల్లినేనిపైనే అన్నీ రాజకీయ పార్టీల చూపు



శ్రీకాళహస్తి - ప్రజా పాలన న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని అన్నీ రాజకీయ పార్టీల చూపు అన్నదాత,మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు వైపు ఆసక్తిగా ఎదురు చూస్తూ వున్నాయి.ఆయన వేస్తున్న ప్రతి అడుగును క్షుణ్ణంగా పరిశీలిస్తునాయి.ఇప్పటికే ఆయన నియోజకవర్గ పరిధిలోని అన్నీ మండలలో పర్యటిస్తూ 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను,ఒకసారి అవకాశం ఇవ్వాలని,ప్రజల మద్దతు కోరుతూ ప్రజా మన్ననలను పొందుతూ ముందుకు వెళుతూ వున్న విషయం తెలిసిందే.ఒక వేళ ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే టీడీపీకి భారీ స్థాయిలో నష్టం జరిగే అవకాశం ఉందని రాజకీయ పండితులు.అంచనా వేస్తూ వున్నారు.అలాగే ఆయన కొంత కాలం అధికార వైసీపీలో,బీజేపీలో కూడా వుండడం వల్ల ఆయా పార్టీల నేతలు కొందరు మద్దతు తెలిపే అవకాశం లేకపోలేదు.అందువల్ల ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆయనను టీడీపీలోకి రావాలని ఆహ్వానం పలుకుతూ వున్నారని,అందుకు ఆయన ససేమిరా అన్నారని సమాచారం.మొత్తం మీద బొల్లినేని.జగన్నాథం నాయుడు రాజకీయంగా వేస్తూ వున్న అడుగులు రాజకీయంగా ఆసక్తిని పెంచుతూ వున్నాయి.ఇదిలా వుంటే వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యే కావడం తథ్యం అంటూ బొల్లినేని జగన్నాథం నాయుడు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి: పవిత్ర రెడ్డి బియ్యపు



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్ :రేణిగుంట వైకాపా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలంటూ వైయస్సార్ పార్టీ రేణిగుంట మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి గారు పట్టభద్రులను కోరారు. బుధవారం పట్టణంలోని బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్లు సచివాలయాల ఉద్యోగులతో మొదటి ప్రాధాన్యత ఓటు వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులకు సచివాలయ ఉద్యోగులకు ఎల్లప్పుడు అండగా ఉండి, వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఎంపిక చేసి తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులుగా మన ముందుకు పంపారని మనమందరం మొదటి ప్రాధాన్యత ఓటు శ్యాం ప్రసాద్ రెడ్డి గారికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేష్, వైస్ ఎంపీపీ సుజాత, కో ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా, నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల గుంటలో ఆధార్ స్పెషల్ డ్రైవ్



ఏర్పేడుప్రజాపాలన ప్రతినిధి :ఏర్పేడు మండలం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు కుక్కలగుంట గ్రామంలోని ఎస్టీ కుటుంబాలకు ఆధార కార్డు లేకుండా మరియు ఆధార్ ఉన్న అప్డేట్ లేకుండా, ఫోన్ నెంబర్ లింకు లేకుండాఎస్టీ కాలనీ లోని కుటుంబాలు వారు పెన్షన్ పొందుటలోనూ, అమ్మఒడి పొందుటలోనూ నిసహాయులుగా మిగిలారు. విషయం తెలుసుకున్న గున్నేరు కిషోర్ రెడ్డి వెంటనే ఆ గ్రామంలోని ఆధార్ అప్డేట్ లేని కుటుంబాలు అందరికీ ఆధార్ అప్డేట్ చేయడము, ఫోన్ లింక్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు గున్నేరి కిషోర్ రెడ్డికి రుణపడిఉంటామని వారికిఅభినందనలు తెలియజేశారు.

## టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యదర్శిగా జన్ను శ్రీనివాసరావు



గుడివాడ : టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా జన్ను శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక టైలరింగ్ స్ట్రీట్‌లో అసోసియేషన్ నూతన కార్యదర్శి శ్రీనువాసరావును పలువురు సత్కరించారు. ఈ సందర్బంగా టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్ మాట్లాడుతూ నిన్న జరిగిన టైలర్స్‌డేను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి దన్యావదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎం.మంగరాజు, గౌరవ అధ్యక్షులు రసూల్ బేగ్, నాయకులు సిహెచ్ సత్యనారయణ, వి.నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య భద్రతకై గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి: కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం మార్చి 01 ప్రజాపాలన ప్రతినిధి:పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య భద్రతకై జాతీయ పశువుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి టీకాలు తప్పని సరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కోనసీమ జిల్లా రైతాంగానికి సూచించారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా బుధవారం స్థానిక పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల వారి కార్యాలయంలో జిల్లావ్యాప్తంగా గాలి కుంటు వ్యాధి టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి మూలంగా పశువులు తీవ్రమైన అనారోగ్యానికి గురికాబడి పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గడం, చూడి పశువులు ఈసుకుపోవడం జరుగుతుందని ఎద్దులలో పని సామర్థ్యం తగ్గుతుందని, పాలు త్రాగే దూడలలో మరణాలు సంభవి స్తాయని కావున రైతాంగం ఈ వ్యాధి బారిన పడిన పశువులకు వెంటనే గాలికుంటు వ్యాధి టీకాలు వేయిం చాలని సూచించారు. పశు ఆధారిత ఉత్పత్తులపై ఆధారపడి జీవించే వారి జీవితాలను సుసంపన్నం చేసే దిశగా పశువుల ఆరోగ్య పరిరక్షణకై పశుసంవర్ధక శాఖ అధికారులు క్రమ పద్ధతిలో సీజన్ల వారీగా సంక్రమించే పశు సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తమై వ్యాక్సినేషన్ ద్వారా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. శాస్త్రీయ సాంకేతిక సాధనాల ద్వారా పశువులలో పునరుత్పత్తి, పశువులకు నాణ్యమైన దాణా లభ్యత, పశువులకు మెరు గైన ఆరోగ్య నిర్వహణ వంటి అంశా లపై పశుపోషకులకు అవసరమైన సాంకేతిక విజ్ఞానాన్ని పశుసంవర్ధక శాఖ రైతులకు అందించాలన్నారు. నాణ్యమైన వ్యాక్సిన్లు మరియు మందుల సరఫరా ద్వారా పశువు లలో వ్యాధి రహిత పరిస్థితులని కల్పించడంతోపాటుగా కృత్రిమ గర్భదారణ ద్వారా నాణ్యమైన వీర్యాన్ని అందించి దేశవాళి పశువు ల యొక్క జన్యుపరమైన అభివృద్ధి తోపాటుగా అధిక పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాడి రైతుల ఆర్థిక బలోపేతానికి పాటుపడాలన్నారు. అంతరించే దశలో ఉన్న దేశవాళి జాతులను పరిరక్షించి,మేలైన పశు గ్రాసం మరియు పశుగ్రాస విత్తనాల ను పశువుల పోషణ కొరకు రైతాం గానికి అందించాలన్నారు. గొర్రెలు, మేకలు ఉత్పాదన మరియు పునరుత్పాదన సామర్థ్యాన్ని మేలైన శాస్త్రీ య, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొం దించడం ద్వారా పశు పోషకులకు మేలైన మరియు లాభదాయకమైన పశుపోషణ విధానాలను అలవర్చా లన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు కర్నీడిమూర్తి సహాయ సంచాలకులు డాక్టర్ విజయ రెడ్డి, యానిమల్ లవర్సు సొసైటీ ఫౌండేషన్ అధ్యక్షుడు శాంతి కమల్, కార్యదర్శి జంగా రాజేంద్ర ట్రెజరర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించిన తిరుపతి జిల్లా కలెక్టర్: వెంకటరమణారెడ్డి



తిరుపతి :తిరుపతి కలెక్టర్ చాంబర్ నందు గాలికుంటు వ్యాధి నివారణ టీకాను కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రారంభించారు .పశువులకు మార్చి 1వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు పశు వైద్య అధికారులు, గ్రామాల్లోని ఆర్ బి కే నందు పశుసంవర్ధక శాఖ అధికారులు, గోపాలమిత్ర తదితర సిబ్బంది ఉదయాన్నే గ్రామాలను సందర్శించి గాలికుంటు వ్యాధిటీకాలను పశువులకు అందిస్తారని, రైతులందరూ పశువులకు ఈ టీకాను వేయడంలోను, దూడలు త్వరగా ఎదగడానికి, బలంగా ఉండడానికి, వ్యాధి సోకకుండా, దూడలు మృత్యువాత పడకుండా, మరియు పశువులకు ప్రభుత్వం గుర్తింపు పొందిన కమ్మలను పశువుల చెవులకు కుట్టాలని, ఒకవేళ పశువులు మృత్యువాత పడినచో ఆ కమ్మల ఆధారంగా గుర్తించి ప్రాణ నష్ట పరిహారం చెల్లిస్తారని, ఈ అవకాశాన్ని గ్రామాల్లోని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని కలెక్టర్ ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ-నారాయణ స్వామివార్ల 14వ వార్షికోత్సవ మహోత్సవం



జి.కొండూరు:మార్చి01:(ప్రజా పాలన న్యూస్):తిరువూరులో వేంచేసి ఉన్న శ్రీ సకల సౌభాగ్య శ్రీ మహాలక్ష్మి సహిత అష్టలక్ష్మి దేవాలయం నందు"శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణ" 14వ వార్షికోత్సవ మహోత్సవం కార్యక్రమం జరుగునని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బ్రహ్మశ్రీ కాసుల నాటి పద్మనాభ శర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ మహోత్సవం సందర్భంగా తేదీ 6-3-2023 సోమవారం న ఉదయం 7గంటల నుండి 9 గంటల వరకు అష్టలక్ష్మి సహిత శ్రీ మహలక్ష్మి అమ్మవార్లకు విశేష పూజ,అలాగే ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకము,విఘ్నేశ్వర పూజ, పుణ్య హవాచనము అంకురార్పణ, పూజా కార్యక్రమం,నిరజన మంత్ర పుష్పము అలాగే తేది :7-3-2023 మంగళవారం న ఉదయం 7 గంటలకు అష్టలక్ష్మి సహిత శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు ప్రాత:కాల పూజా కార్యక్రమం,వేద పారాయణ ఉదయం 10:45 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించబడునని, అలాగే తేదీ 8-3-2023 బుధవారం న ఉదయం 6 గంటలకు ప్రాతకాలార్చన,ఉదయం 8 గంటలకు వివిధ దేవతల హోమములు,అలాగే 10 గంటలకు సువాసీనీలచే లలిత సహస్రనామ పారాయణ,సామూహిక కుంకుమ పూజ,దీపలక్ష్మి పూజ పూర్ణాహుతి-బలిహరణ- నిరసన మంత్రపుష్పం,అలాగే 7-3-2023 మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన ప్రసాద కార్యక్రమం జరుగునని, అన్నదానముకు విరాళం ఇవ్వవలసిన భక్తులు "9849825492" నెంబర్ ను సంప్రదించగలరని, అలాగే అన్నదానముకు 5,166 లు సమర్పించిన భక్తులకు వారికి అమ్మవారి సేవా వస్త్రములు ఇవ్వబడినని, కావున యావన్మంది భక్తులు అందరూ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ధన,వస్తు,దవ్య రూపేణ సహకరించి అమ్మవారి దర్శించుకొని,తీర్థ ప్రసాదాలను స్వీకరించి, అమ్మవారి అనుగ్రహమును పొందగలరని బ్రహ్మశ్రీ కాసులనాటి పద్మనాభ శర్మ తెలిపారు.

## ఎమ్మెల్యే వసంత విశ్వాసనీయత కలిగిన నాయకుడు :జొన్నలగడ్డ గంగాధరావు కితాబు



జి.కొండూరు:మార్చి 01:(ప్రజా పాలన న్యూస్): మైలవరం నియోజకవర్గం పరిధిలోని చంద్రాల గ్రామంలో బుధవారం రైతు జిల్లా విభాగం అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధరావు పత్రిక ముఖంగా మాట్లాడుతూ,మన మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నీతి-నిజాయితీతో పాలన చేస్తున్నారన్నారు.నియోజకవర్గ ప్రజల గుండెల్లో విశ్వసనీయత కలిగిన నాయకుడిగా వసంత గుర్తింపు పద్దారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను నియోజవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు,పార్టీలకు అతీతంగా కుల-మతాలకు అతీతంగా,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గడప,గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రజానాయకుడుగా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కే సాధ్యపడిందన్నారు.తాను గతంలో తెలుగుదేశం పార్టీ హయంలో గ్రామ సర్పంచ్ గాను,మండల ఎంపీపీ గాను,ఇంకా అనేక జిల్లా పదవులు బాధ్యతలు నిర్వహించనని గంగాధరావు పత్రికా ముఖంగా తెలిపారు.నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి,అలాగే కరోనా లో సైతం సంక్షేమ ఫలాలను అందిస్తున్న విధానాలను చూసి,అలాగే మన మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంచితనాన్ని చూసి,తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినట్లు గంగాధరావు తెలిపారు.తనకు మన శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తాను రైతు కుటుంబం నుండి రైతు బిడ్డగా ఉన్నానని, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నేటి ఎంతో కృషి చేశానన్నారు.అలాగే రానున్న కాలంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏడు నియోజకవర్గాల్లోని,ఆయా మండలాల్లో ప్రతి మండలానికి ఒక రైతు సంఘం కన్వీనర్ ను నియమించి,అలాగే గ్రామ-గ్రామాన కమిటీలను వేసి,రైతు ప్రయోజనాల కోసం,పార్టీ పెరుగుదల కోసం,నిరంతరం కృషి చేస్తానని జొన్నలగడ్డ గంగాధరావు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రషెడ్యూల్ కులాలఉద్యోగస్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నుకోబడిన అంబేద్కర్ స్టార్ కృష్ణకి శుభాకాంక్షలు



శ్రీకాళహస్తి ప్రజా పాలన న్యూస్ :అంబేద్కర్ స్టార్ కృష్ణ గారు రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షుడు గా ఎంపికైనందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్న అంబేద్కర్ స్టార్ కృష్ణడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును తన ఇంటిపేరుగా మార్చుకున్న అంబేద్కర్ స్టార్ కృష్ణఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిగర్విగా ఉంటూ దళితులకి ఆపద వచ్చిన ముందుంటూ సమస్యలు తీరుస్తూ అందరితో మమేకమై అందరి మన్ననలు పొందుతూ బహుజనులకు దళితులకు అండగా ఉంటూ అధికారికంగాను అనధికారికంగాను పలు సేవా కార్యక్రమాలు చేస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో దళిత నాయకుడు అంటే ముందు పిలవబడే పేరు అంబేద్కర్ స్టార్ కృష్ణ అని దళితులందరూ అనుకుంటారు అలాగే దళితులందరికీ ఆయన చేసిన సహాయం సమన్వయం తో సమస్యలను పరిష్కరిస్తూ అందర్నీ కలుపుతూ దళితుల అభివృద్ధికి బాట వేస్తున్న ఏకైక దళిత నాయకు డు స్టార్ కృష్ణ అని అంటారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్నతమైన పదవులు పొందాలని దళిత నాయకులు ఆశ వ్యక్తం చేస్తున్నారు రాబోయే రోజుల్లో దళితులందరూ ఐక్యంగా ఉండాలని ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని సార్ కృష్ణ గారు అన్నారు

## ఎన్ఐపిఇఆర్ (నైపర్) తొలి సమావేశంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



శ్రీకాళహస్తి ప్రజాపాలన న్యూస్: నేడు ఢిల్లీలో భారత ప్రభుత్వంలోని రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ మరియు ఫార్మాస్యూటికల్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) ఆదర్వంలో ఔషధ శాస్త్రాలలో అధునాతన అధ్యయనాలు, పరిశోధనలకు సంబందించి పలు చర్చలు జరిగాయి. భారతీయ ఔషధ ప్రమాణాలు మెరుగుపరచడమే అజెండాగా జరిగిన ఈ తొలి సమావేశంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ జాతీయ సంస్థకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకోబడిన విషయం అందరికీ విధితమే.

## భరోసాకు చిరునామా జగనన్న పాలన

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పెంచిన పింఛన్**
**అవ్వ, తాతలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన జగన్**
**అనుపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి**



అనుపాలెం (రాజుపాలెం): ఆత్మీయతకు,జీవన భరోసా కు చిరునామా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. బుధవారం అనుపాలెం ( కుబడపురం) గ్రామంలో పింఛను పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబటితో పాటు సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ గ్రామంలో 644 మందికి పింఛన్లు ప్రతి నెల అందిస్తున్నామన్నారు ఇంత భారీ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వము పింఛన్లను ఒకటో తేదీన పెన్షన్ గా నేరుగా చేతికి అందించలేదన్నారు వాలంటీర్ల సైన్యంతో ప్రతి గడపకు సూర్యోదయాన్నే పింఛన్ అందుతుందన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక పింఛన్ ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. ఒకటో తేదీన పింఛన్ చేతికందటంతో వారి మోముల్లో సంతోషం, ఆప్యాయత పట్ల చాలా సంతృప్తికరంగా ఉందని వివరించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు సాని, కొమ్ము ,జడ్పీటిసి సభ్యులు దొంతి రెడ్డి సునీత రెడ్డి, నాయకులు మర్రి సుబ్బారెడ్డి ,బాసు లింగారెడ్డి, తేలుకుట్ల చంద్రమౌళి, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ,వైసిప కన్వీనర్ ఏపూరి శీనుబండి కోటి నాగిరెడ్డి అన్నపురెడ్డి జగన్ మోహన్ రెడ్డి జెడ్, సి ఎస్ మండల ఇన్చార్జ్ ,,పసుపులేటి సాంబశివరావు పులిబండ్ల అశోక్, పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు, నాయకులు ,తోట. ఉదయ్.పాలొనారు



# ‘లాల్ సలాం’ లో రజినీకాంత్ సోదరిగా టాలీవుడ్ ప్రముఖ నటి



కోలీవుడ్ సూపర్ స్టార్ నటుడు రజినీకాంత్ ఒక ముఖ్య పాత్రలో అలానే ఆయన కుమార్తె ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో రూపొందనున్న మూవీ లేటెస్ట్ మూవీ లాల్ సలాం. ఇటీవల గ్రాండ్ గా అధికారిక పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయిన ఈ మూవీలో విష్ణు విశాల్ ప్రధాన పాత్ర చేస్తుండగా ఇందులో టాలీవుడ్ ప్రముఖ నటి జీవిత రాజశేఖర్ రజినీకాంత్ సోదరి పాత్రలో కనిపించనున్నారు. కాగా ఆమె మార్చి 7న చెన్నైలో ప్రారంభం కానున్న ఈ మూవీ షూట్ లో జాయిన్ అవ్వనున్నారు జీవిత. 1990లో చివరిగా మగాడు సినిమాలో కనిపించిన జీవిత, దాదాపుగా 33 ఏళ్ళ తరువాత ఈ సినిమా ద్వారా వెండితెర పై కనిపించనున్నారు. కాగా ఈ మూవీని ఎంతో భారీ స్థాయిలో లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు నిర్మిస్తుండగా ప్రఖ్యాత సంగీత దర్శకడు ఏఆర్ రహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. యువ నటుడు విక్రాంత్ మరొక కీలక పాత్ర చేస్తున్న ఈ మూవీని క్రికెట్ నేపథ్యంలో అన్ని వర్గాల ఆడియన్స్ ని ఆకట్టుకునేలా దర్శకురాలు ఐశ్వర్య రజినీకాంత్ ఎంతో అద్భుతంగా చిత్రీకస్తున్నారు అని అంటోంది యూనిట్.

## టాప్ లో ట్రెండ్ అవుతోన్న లేటెస్ట్ క్రైమ్ థ్రిల్లర్!




పులి మేక ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 లో గత శుక్రవారం వచ్చిన మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్. ఈ సిరీస్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి మరియు హీరో ఆది సాయి కుమార్‌ల ఓటిటి అరంగేట్రం. టాలీవుడ్ ప్రముఖ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ పులి మేకకు క్రియేటర్ మాత్రమే కాకుండా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తాజా అప్డేట్ ఏమిటంటే, ఈ తెలుగు షో జీ5 ఇండియా చార్ట్‌లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. అతి తక్కువ సమయంలోనే షోకి అద్భుతమైన ఆదరణ లభించింది. ఈ షోలో బిగ్‌బాస్ ఫేమ్ సిరి హన్మంత్, సుమన్, రాజా చెంబోలు, గోపరాజు రమణ, ముక్కు అవినాష్, నోయెల్ సీన్, స్పందన పల్లి, సాయి శ్రీనివాస్ ఇతరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గోపీచంద్‌తో పంతం చిత్రానికి దర్శకత్వం వహించిన చక్రవర్తి రెడ్డి ఈ సిరీస్‌కి దర్శకత్వం వహించారు.

# ఓటిటిలో కూడా హవా స్టార్ట్ చేసిన “వాల్తేరు వీరయ్య”.!



మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా మాస్ మహారాజ రవితేజ మరో సాలిడ్ రోల్ లో నటించిన లేటెస్ట్ భారీ హిట్ సినిమా “వాల్తేరు వీరయ్య”. దర్శకుడు కొల్లి బాబీ తెరకెక్కించిన ఈ చిత్రం తన కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ కాగా మెగాస్టార్ కెరీర్ లో కూడా అతి పెద్ద ప్రాఫిట్స్ ఇచ్చిన సినిమాగా కూడా నిలిచింది. అయితే రీసెంట్ గానే ఈ సినిమా దిగ్గజ ఓటిటి యాప్ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కి వచ్చిన సంగతి తెలిసిందే. మరి వచ్చిన ఈ ఒక్క రోజులోనే వాల్తేరు వీరయ్య అదరగొడుతున్నాడు. ఇప్పుడు ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ అయితే ఇండియా వైడ్ టాప్ 10 ట్రెండింగ్ లిస్ట్ లో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతూ నిలిచింది. దీనితో థియేటర్స్ తర్వాత ఓటిటి లో కూడా వీరయ్య హవా కనబరుస్తున్నాడని చెప్పాలి. ఇక ఈ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# ప్రపంచంలోనే అతి పెద్ద స్క్రీనింగ్ కి రెడీ.!




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ లు హీరోలుగా దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన గ్లోబల్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం “రౌద్రం రణం రుధిరం” ఫ్రైడ్ ఇండియన్ సినిమాగా అనేక ఘనత లు అందుకుంటూ సస్తుండగా మరికొన్ని రోజుల్లో ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డ్స్ లో సత్తా చాటనుంది. మరి ఈ ముందు కూడా వరల్డ్ వైడ్ గా మారుమోగుతున్న ఈ సినిమా పేరు యూఎస్ లో మరింత స్థాయిలో వినిపిస్తుంది. మరి ఈ భారీ సినిమా ఇప్పుడు ప్రపంచం లోనే అతి పెద్ద స్క్రీనింగ్ కి ఇప్పుడు రెడీ అయ్యింది. యూఎస్ లోని ఏస్ హోటల్ థియేటర్ లో అయితే మొత్తంగా 1647 సీటింగ్ కెపాసిటీ తో ప్లాన్ చేసిన మాసివ్ స్క్రీనింగ్ ఈరోజు జరుగుతుండడం విశేషం. దీనితో ఈ బిగ్గెస్ట్ షో అయితే ఈరోజు సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకి పడనుంది. అయితే ఈ స్క్రీనింగ్ లో మొత్తం హౌస్ ఫుల్ కావడం సెన్సేషనల్ అంశం అని చెప్పాలి. ఇక ఈ మాసివ్ స్క్రీనింగ్ లో సెలెబ్రేషన్స్ ఎలా ఉంటాయో చూడాలి.

## ఆస్కార్ స్టేజ్ పై “నాటు నాటు” లైవ్ పెర్ఫార్మన్స్.!



గ్లోబల్ స్టార్స్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు యంగ్ టైగర్ ఎన్టీఆర్ లు కలయికలో దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన లేటెస్ట్ భారీ చిత్రం “రౌద్రం రణం రుధిరం” చిత్రం వరల్డ్ వైడ్ అందుకున్న సక్సెస్ కోసం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. మరి ఈ భారీ సినిమాలో సెన్సేషనల్ చార్ట్ బస్టర్ సాంగ్ అయినటువంటి నాటు నాటు పాట వరల్డ్ వైడ్ గా పలు ఇంటర్నేషనల్ సినిమాల పాటలతో ఎంపిక అయ్యింది. అయితే గత కొన్ని రోజులు నుంచి ఎన్టీఆర్ చరణ్ లతో ఆస్కార్ అవార్డ్స్ రోజు ఈ పాట కి లైవ్ పెర్ఫార్మన్స్ ఉంటుంది అని అంతా అనుకుంటూ వచ్చారు. అయితే దీనిపై స్వయంగా అకాడమీ వారే బిగ్ అనౌన్స్మెంట్ ఇవ్వడం క్రేజీ గా మారింది. కాకపోతే సాంగ్ ఆస్కార్ లో లైవ్ పెర్ఫార్మన్స్ ఉంటుంది కాని దీనిని అయితే సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్ మరియు కాల భైరవ లు అయితే అక్కడ ఆలపించనున్నారు అని అనౌన్స్ చేశారు. దీనితో ఈ ఊహించని అనౌన్స్మెంట్ ఓ రేంజ్ లో ఆసక్తి గా మారింది. మరి ఈ మార్చ్ 12 న జరిగే ఈ ఈవెంట్ లో అయితే చరణ్ మరియు ఎన్టీఆర్ ల లైవ్ పెర్ఫార్మన్స్ కూడా ఇస్తారో లేదో చూడాలి.




## “మామ మశ్చీంద్ర” నుంచి సుధీర్ షాకింగ్ మేకోవర్ పోస్టర్.!

మన టాలీవుడ్ లో ఉన్నటువంటి మంచి టాలెంటెడ్ అండ్ డెడికేటివ్ హీరోస్ లో నైట్రో స్టార్ సుధీర్ బాబు కూడా ఒకరు. మరి సుధీర్ బాబు హీరోగా ఇపుడు నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ప్రముఖ నటుడు రచయిత అయినటువంటి హర్షవర్ధన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న చిత్రం “మామ మశ్చీంద్ర” కూడా ఒకటి. అయితే ఈ సినిమాలో సుధీర్ బాబు పలు సాలిడ్ గెటప్స్ లో కనిపించనుండగా వాటిలో దుర్గ అనే రోల్ తాలూకా పోస్టర్ ని అయితే మేకర్స్ ఇప్పుడు రిలీజ్ చేశారు. మరి ఈ పోస్టర్ తో అయితే సుధీర్ బాబు తన డెడికేషన్ ని మరోసారి ప్రూవ్ చేసాడని చెప్పాలి. అసలు ఊహించని లుక్ లో తాను కనిపిస్తూ ఆశ్చర్యపరిచాడు. ఫస్ట్ టైం ప్రొస్థెటిక్ మేకప్ లో ఒక లావాటి వ్యక్తిగా దుర్గ అనే పాత్రలో తాను కనిపిస్తున్నాడు. ఒకవేళ సడెన్ గా చూసినా సుధీర్ బాబు లా అనిపించడు ఆ లెవెల్ లో అయితే తనని తాను మార్చుకున్నాడు. మరి ఇదైతే మంచి ఆసక్తిగా ఉంది. ఇక మిగతా పాత్రలు ఎలా ఉంటాయో చూడాలి. ఇక ఈ సినిమాకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్ పి వారు నిర్మాణం వహిస్తున్నారు.

# ఆడియన్స్ కి నటుడు కిరణ్ అబ్బవరం స్పెషల్ థాంక్స్ నోట్



Kiran Abbavaram

To all my dearest audiences,

I would like to thank each one of you for accepting me as Vishnu and for all your encouragement and love through your response for "Vinaro Bhagyamu Vishnu Katha".

Thanking my producers, director, media and the entire team of VBVK for the beautiful journey.

I am fortunate to have you all standing by me during all times and for all the positivity that drives me to work harder.

Coming up with my next project update soon.

Thank you

Love you all,
Kiran Abbavaram

ఇటీవల వినరో భాగ్యము విష్ణు కథ మూవీ ద్వారా ప్రేక్షకాభిమానుల ముందుకి వచ్చి పెద్ద సక్సెస్ సొంతం చేసుకున్నారు యువ నటుడు కిరణ్ అబ్బవరం. కాశ్మీర పర్దేశి హీరోయిన్ గా నటించిన ఈ మూవీ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై రూపొందగా యువ నిర్మాత బన్నీ వాసు దీనిని ఎంతో గ్రాండ్ గా నిర్మించారు. మురళి కిషోర్ అబ్బూరు తెరకెక్కించిన ఈ మూవీకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. ఇక అన్ని వర్గాల ఆడియన్స్ ని ఆకట్టుకుని తొలిరోజు తొలి ఆట నుండి సూపర్ హిట్ టాక్ అందుకున్న ఈ మూవీ ఇప్పటికే చాలా ఏరియాల్లో లాభాల బాటలో కొనసాగుతుండడంతో యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. కాగా తమ సినిమా సక్సెస్ పై కొద్దిసేపటి ప్రత్యేకంగా ఆడియన్స్ కి ఒక స్పెషల్ థాంక్స్ నోట్ రిలీజ్ చేసారు కిరణ్ అబ్బవరం. వినరో భాగ్యము విష్ణు కథ సినిమాలో విష్ణు పాత్ర ద్వారా మీకు మరింతగా చేరువైనందుకు అందంగా ఉంది, ముఖ్యంగా మా సినిమాని ఇంతగా ఆదరించిన ప్రేక్షకులకి అలానే మీడియా వారికి మా మూవీ టీమ్ కి ప్రత్యేక ధన్యవాధాలు అన్నారు. ఇకపై మరింత పాజిటివ్ గా హార్డ్ వర్క్ చేస్తూ మరిన్ని సినిమాలతో మీ ముందుకు వస్తాను అంటూ కిరణ్ అబ్బవరం తన పోస్ట్ లో తెలిపారు.

## మహేష్ సినిమాలో అలనాటి గ్లామర్ క్వీన్ ?



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని, ఈ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఐతే, ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో బాలీవుడ్ సీనియర్ భామ రేఖ ను తీసుకోవాలని త్రివిక్రమ్ ఆలోచిస్తున్నారట. ఈ పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉంటుందట. ఈ పాత్రకి అలనాటి గ్లామర్ క్వీన్ రేఖ అయితేనే సరైన న్యాయం జరుగుతుందని త్రివిక్రమ్ భావిస్తున్నాడట. మరి రేఖ ఒప్పుకుంటే.. ఈ సినిమా పై బాలీవుడ్ లో కూడా భారీ అంచనాలు క్రియేట్ అవుతాయి. మొత్తానికి త్రివిక్రమ్ ఈ చిత్రానికి నటీనటులను ఎంపిక చేస్తున్న విధానం చాలా ఆసక్తికరంగా ఉంది. పైగా పదకొండు సంవత్సరాల తర్వాత మహేష్ – త్రివిక్రమ్ కలయికలో సినిమా వస్తుండే సరికి, ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాలో మహేష్ బాబుతో పూజా హెగ్డే రొమాన్స్ చేయనుంది.



## భారీ సినిమాలో నేను నటించడం లేదు: స్టార్ కమెడియన్ క్లారిటీ

లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా భారీ పాన్ ఇండియన్ సినిమా భారతీయుడు 2. కొన్నేళ్ల క్రితం రిలీజ్ అయి బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం నమోదు చేసిన భారతీయుడు మూవీ కి సీక్వెల్ గా రూపొందుతున్న ఈ మూవీలో కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, గుల్షన్ గ్రోవర్, నేడుముడి వేణు, జయప్రకాశ్, ఢిల్లీ గణేష్ తదితరులు కీలక పాత్రలు చేస్తుండగా లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు ఈ మూవీని భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. ఇక ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అయితే విషయం ఏమిటంటే, ఈ మూవీలో టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ కీలక పాత్ర చేస్తున్నారని, అలానే ఆయనది ఇందులో నెగటివ్ రోల్ అని పలు వార్తలు రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతుండడంతో నేడు వాటిపై కొద్దిసేపటి క్రితం స్పందించారు వెన్నెల కిషోర్. నిజానికి తాను ఇండియన్ 2 లో కానీ పాకిస్థాన్ 3 లో కానీ నటించడం లేదని, దయచేసి ఇటువంటి రూమర్స్ నమ్మవద్దని ఆయన పెట్టిన పోస్ట్ ప్రస్తుతం మీడియా మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com